వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 13 ఏప్రిల్ 2023

## చేనేత కార్మికుడు ఆత్మహత్య

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



హరిప్రసాద్ నాయక్ (ఫైల్ ఫొటో)

అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన బుధవారం చోటు చేసుకొంది. పోలీసులు కథనం మేరకు వివరాలిలావున్నాయి. కలకడ మండలం నడించెర్ల పంచాయితీ ఒడ్డిపల్లెకు చెందిన వెంకటరమణ, రెడ్డమ్మల కుమారుడు వెంకటేశ్వర్లు(31) పదేళ్ళ క్రితం మదనపల్లెకు వచ్చి నీరుగట్టువారిపల్లెలో చేనేత కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మగ్గం పనులకు వస్తున్నా అతను రెండు రోఉలుగా పనికి వెళ్ళలేదు. అతను అద్దెకు ఉంటున్న గది నుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు గుర్తించి అతను పనిచేస్తున్న మగ్గాల యజమానికి సమాచారం ఇచ్చారు. గదిలో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుసుకొన్న యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ మురళీక్రిష్ణ ఆదేశాల మేరకు ఏఎస్ఐ రమణ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. అప్పులబాధ తాళలేక ఆత్మహత్య చేసుకొన్నట్లు లేఖ రాసినట్లు తెలిసింది. తల్లి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సిఐ తెలిపారు.



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం గుంటూరు జిల్లా మంగళగిరిలో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

### ఈబీసీ నేస్తం ద్వారా రెండవ విడత సాయాన్ని లబ్దిదారుల ఖాతాల్లో

# జమచేసిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి

### జిల్లా వ్యాప్తంగా 33,087 మంది లబ్దిదారులకు రూ.49.63 కోట్లు విడుదల







కడప, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

"ఈబీసీ నేస్తం" పథకం ద్వారా.. ఈబిసి వర్గాల పేద మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేయడమే.. ప్రభుత్వ ప్రధాన ధ్యేయం.. అని జిల్లా జేసీ సి.ఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. బుధవారం మార్కాపురం పట్టణంలో ఏర్పాటైన బహిరంగ సభ నుండి వీడి యో కాన్ఫిరెన్సు ద్వారా.. "ఈబిసి నేస్తం" లబ్దిదారుల ఖాతాల్లో రూ.15 వేల రెండవ విడత సాయం మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతా ల్లో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలునుండి జాయింట్ కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ తోపాటు.. రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు పి. శివ ప్రసాద్ రెడ్డి, హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గజ్జల వెంకట లక్ష్మీ, రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ జి.రమణమ్మ, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీలక్ష్మి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డిలు హాజరయ్యారు. మార్కాపురం నుండి ము ఖ్యమంత్రి కార్యక్రమ లైవ్ ప్రసారం ముగిసిన అనంతరం స్థానిక విసి హాలులో.. "ఈబిసి నేస్తం" పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 33,087 మంది అగ్రవర్ణ పేద మహిళలకు రెండవ విడతగా మం జూరయిన రూ. 49,63,05,000ల మెగా చెక్కును గౌరవ అతిథు లతో కలిసి జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ లబ్దిదారులకు అందజేశారు. అనంతరం జేసీ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ "ఈబిసి నేస్తం"ఈ పథకం ద్వారా అగ్ర వర్గాల్లోని 'ఓసీ' వర్గాలకు చెందిన రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, నాయుడు, సయ్యద్ తదితర మొత్తం 308 ఉప కులాల్లోని 45 నుంచి 60 ఏళ్లలోపు పేద మహి ళలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. ప్రభుత్వం అందించే ఈబిసి నేస్తం సాయంతో జీవనోపాధితో పాటు వారి జీవన ప్రమాణాలు కూడా మెరుగు పడనున్నాయన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క నిరుపేద మహిళ కూడా.. సంక్షేమ పథకాలకు దూరం కాకూ డదనేదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. మహిళా సాధికా రతే ప్రధాన ధ్యేయంగా అన్ని వర్గాల మహిళల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్దిని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జేసీ కోరారు. అర్హత ఉండీ లబ్ది చేకూరడంలో ఇంకనూ ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత శాఖ అధికారులను లేదా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబరు : 1902 కు కాల్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ, మైనారిటీస్ కార్పొరేషన్ల ఈడి డా.వి.బ్రహ్మయ్య, సంబంధిత సంక్షేమ శాఖాధికారులు, లబ్దిదారులయిన బ్రాహ్మణ, బలిజ, కాపు, ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### వైఎస్సాఆర్ ఈబీసీ నేస్తం కింద పొందిన లబ్దిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
### కలెక్టర్ గిరీషా పిఎస్.





రాయచోటి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

మహిళా సాధికారతే లక్ష్యంగా వైయస్సార్ ఈబీసీ నేస్తం పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందిస్తోందని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్. తెలిపారు. బుధవారం ప్రకాశం జిల్లా మార్కాపురం నుంచి "వైయస్సార్ ఈబీసీ నేస్తం" పథకం కింద 45-60 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అర్హులైన అగ్రవర్ణాలకు చెందిన అక్క చెల్లెమ్మలకు రెండవ విడత ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయ చోటి కలెక్టరేట్లోని స్పందన హాల్లో వైయస్సార్ ఈబీసీ నేస్తం పథకం ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి జమ చేసే వర్చువల్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, డిఆ ర్ఓ సత్యనారాయణ, రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ వి.వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప, మహి ళలు హాజరై వీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతోపాటు ఇతర ఓసి సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన పేద మహిళలకు వైయస్సార్ ఈబీసీ నేస్తం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందుకున్న మహిళలు సొంత వ్యాపా రాలు లేదా జీవనోపాధి మార్గాలను ఎంచుకొని వారి కాళ్ళ మీద వారు నిలబడేట్టుగా. ఎదగాలన్నారు. ప్రతి మహిళ ముఖంలో చిరునవ్వు, వారి కుటుంబంలో సంతోషం వెల్లివిరిసేందుకు అమ్మ ఒడి, కాపునేస్తం, చేయూత, సు న్నావడ్డీ, ఆసరా, వసతి దీవెన, విద్యాదీవెన, విద్యా కానుక, జగనన్న తోడు, గోరుముద్ద, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, మహిళలకు ఇళ్ల పట్టాల పంపిణీ తదితర పథకాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. మహి ళల భద్రత కోసం దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లు, గ్రామ వార్డు సచివాలయాలలో మహిళా పోలీసులను నియమించ డంతో పాటు అనేక పథకాలను అమలు చేయడం జరిగిం దన్నారు. మహిళలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ పథకాలను మహిళల సద్వినియోగపరచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్, డిఆర్ఓ, మార్కెట్ కమిటీ చైర్మన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి తదితరులు వైయస్సార్ ఈబీసీ నేస్తం రెండవ విడత లబ్ది రూ.37.06కోట్ల మెగా చెక్కును అర్హులైన మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

### వీరభద్రస్వామిని దర్శించుకున్న

## జిల్లా ఎస్పీ గంగాధర్ రావు



రాయచోటి టౌన్, ఏప్రిల్ 12ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ గంగాధర్ రావు, ఆయన సతీమణి బుధవారం భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ ఈవో ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి వారి విశిష్టత తెలియజేశారు. ఆలయ పూజరులు ప్రత్యేక పూజలు చేసి దుశ్శాలువతో ఎస్పీ, ఆయన సతీమణిని సన్మానించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వివోడివి రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు రత్నశేఖర్‌రెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశ్యం - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, ఏప్రిల్ 12ప్రభాతవార్త:



పేదవాడి ఆకలి విలువ తెలుసుకో వడమే రోజా ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మె ల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మండీల వద్ద నజీరియా మసీదులో ముస్లిం సోదరులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. అర టికాయల నుండి మండీలలో ఎస్. అన్వ ర్ బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మీయత సహృద్భావ పరస్పర దోరణికి, విశాల ఆలోచన దృక్పధానికి నిదర్శనం ఇఫ్తార్ అని అన్నారు. ము స్లిం సోదరులతో కలిసి ఆయన నమాజ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాం త్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్ బాషా, వైస్ ఛైర్మెన్ ఫయాజుర్ రెహమాన్, షబ్బీర్, గౌస్‌ఖాన్, ఎస్ఎస్‌పిఎస్ రిజ్వాన్, ఎస్‌పిఎస్ జబీవుల్లా, అన్నా సలీం, రియాజుర్ రెహమాన్, కలకడ మియా, సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### అన్నమయ్య జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆర్. గంగాధర్‌రావు

రాయచోటి, ఏప్రిల్ 12ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా ఎస్పీగా ఆర్. గంగాధర్ రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు సిఐడి ఎస్పీగా బదిలీ అయ్యా రు. బాధ్యతలు చేపట్టిన ఎస్పీకి పలువురు పోలీసు అధికారులు పుష్ఫగుచ్చాలు అందచేసి అభినందనలు తెలియజేశారు.

## కుందూనదిలో ఈతకెళ్ళి మృతిచెందిన విధ్యార్ధి

రాజుపాళెం, ఏప్రిల్12,ప్రభాతవార్త.



మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో బుదవారం కుందూనదిలో ఈతకెళ్ళి ప్రమాదవశాత్తు నీటమునిగి అచ్చుకట్ల సాజిత్ అనే (15) విధ్యార్థి మృతిచెందాడు .ఈవిషయమై యస్ఐ రాజగోపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 8వ తరగతి చదువుతున్నట్లు బందువులు తెలిపారు.ఈతసరదాతో ఒక బావిబారత విధ్యార్ధి మృతిచెందటంతో బందువులు.స్నేహితుల రోధనలు గ్రామంలో మిన్నంటాయి.

# రామరాజ్యంలా జగన్ పాలన

### - పేదల బాగోగుల కోసం సిఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారు

చిన్నమండెం, ఏప్రిల్ 12ప్రభాతవార్త:



రామరాజ్యంలా జగన్‌పాలన సాగుతోందని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడి కోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నమండెం మండ లం దేవగుడిపల్లె గ్రామంలోని రాజీవ్ కాలనీ, హరిజనవాడ, జల్లావాండ్లపల్లె, కొండమూలలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డితో కలసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజా సమస్య లపై ఆరా తీస్తూ, పలకరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడున్నర ఏళ్లలో మిగిలిపోయే సువర్ణఘట్టాన్ని సిఎం జగన్ ఆవిష్కరించారన్నారు. అర్హతే ఆధారంగా ప్రజల చెంత కే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తున్నారన్నారు. జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ జనరంజకంగా జగన్‌పాలన సాగుతోందన్నారు. అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. దేవగుడిపల్లె కాలనీలో శ్మశాన వాటిక నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమృతమ్మ, బాబురెడ్డి, భాస్కర్‌రెడ్డి, జయశంకర్ రెడ్డి, నీరంజన్‌రెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, మండల ఉపాధ్యక్షుడు ఏజాస్, మాజీ సలీం, వైసిపి నాయకులు, జహీర్‌ఖాన్, బురన్ ఖాన్, సుదర్శన్ బాబు, శేషారెడ్డి, సజాద్, గురివిరెడ్డి, సైఫ్ అలీఖాన్, సిద్దయ్య, అజరు, తిరుపతినాయుడు, రాజన్న, రామచంద్రారెడ్డి, అంజి, రెడ్డెన్న, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ

రాయచోటి టౌన్, ఏప్రిల్ 12ప్రభాతవార్త:



మాధవరం-2 సచివాలయం పరిధిలో ఉన్న తమ టంవారిపల్లెలో నిర్వహించుచున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని బుధవారం అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య ఆకస్మిక తనిఖీ చేశా రు. అలాగే మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సార్వత్రిక వ్యాధినిరోధక టీకాలు కార్యక్రమా న్ని కూడా పరిశీలించి సిబ్బంది రికార్డు చూసి తగు సూచన లు, సలహాలు తెలిపారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు అమలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భవతుకు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, ప్రభుత్వం హాస్పిటల్‌దే నందే కాన్పు రావాలని తెలిపారు. బిపి. షుగర్, తదితర జబ్బులకు పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను ప్రభుత్వంఉచితంగా ఇస్తారని తెలిపారు. ఆయన వైద్య ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నియమనిబంధనలు అనుసరించి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ దివ్యరాణి, ఎంపిహెచ్‌ఈవో ఎం. వేణుగోపాల్‌రెడ్డి హెల్త్ సూపర్వైజర్లు డి. వెంకటేశ్వరరెడ్డి, జి. రవణమ్మ, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ యర్రపురెడ్డి, విశ్వనాథరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు కె. శిరోమణి, ఎస్. సహరాజ్, సచివాలయం ఏఎన్ఎంలు ఆర్. జయసుధ, ఎస్. గీతాంజలి, టి. రెడ్డిరాణి, బి.

## రాజుపాళెం పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

రాజుపాళెం, ఏప్రిల్12, ప్రభాతవార్త.



రాజుపాళెం పోలీసు స్టేషన్‌ను బుదవారం జిల్లాయస్‌పి అన్బురాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, సిడి ఫైల్‌లను,కేసుల వివరాలను తెలుసుకొన్నారు. హెల్ఫ్‌డెస్కులను గురించి గ్రామ సచివా లయ మహిళా పోలీసులతో మాట్లాడారు.స్టేషన్ పరిసరాలను పరిశీలించి మండలంలోని పరిస్థితులను యస్ఐ రాజగోపా ల్‌ను అడిగి తెలుసుకొని పోలీసులకు సలహాలు ఇచ్చారు.

# అడవి దుప్పి స్వాధీనం - ఇద్దరు అరెస్ట్

చిట్వేలి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



అడవి దుప్పిని చంపి మాంసాన్ని సిద్ధం చేస్తుండగా ఫారెస్ట్ అధికారులు దాడి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. బుధవారం పెనగలూరు మండలం లో ఎస్‌టి కాలనిలో దుప్పిని వేటాడిన ఇద్దరు వ్యక్తులు దాన్ని మాంసాన్ని సిద్ధం చేస్తుండగా ఫారెస్ట్ అధికారుల దాడులు చేసి వారిని దుప్పి మాంసాన్ని అదుపు లోకి తీసుకొని చిట్వేలి ఫారెస్ట్ కార్యాలయానికి తరలించామన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు చిట్వేలి ఇన్‌ఛార్జి రేంజర్ నారాయణ తెలిపారు.

## ఇది ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై చేసే ఉద్యమమే తప్ప రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం కాదు

### ఏపిజేఏసి అన్నమయ్య జిల్లా ఛైర్మన్ నరసింహా కుమార్

రాయచోటి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



ఏపీ జేఏసీ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మరియు సెక్రటరీ దామోదర్ గారి ఆదేశానుసారం మలిదశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నమయ్య జిల్లా చైర్మన్ నరసింహ కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ ఉద్యమంలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహ కుమార్ మాట్లాడుతూ ఈ ఉద్యమం తమ సమస్యల పరిష్కారానికై చేసే ఉద్యమమే తప్ప ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం కాదని గుర్తు చేశారు. ప్రభుత్వ మరియు విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన పలు ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తా మని ఉద్యోగ సంఘాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేర కు నాడు చలో విజయవాడ కార్యక్రమాన్ని విరమించుకు న్నామన్నారు. అనంతరం పలు కమిటీలను ఏర్పాటు చేసి ఉద్యోగ సంఘాలతో కలసి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీ జెఎసి ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నేటికీ ప్రణాళిక బద్ధమైన పరిష్కారం లభిం చలేదన్నారు. ప్రభుత, విశ్రాంత ఉద్యోగుల ప్రమోషన్లు, జిపిఎఫ్, పి ఆర్ సిల పై కానీ ఆర్టీసీ ఉద్యోగుల విలీనం అనంతరం వారు కోల్పోయిన హక్కుల పై కానీ, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సంబంధించిన లైన్ డిపార్ట్మెంట్ సమస్యలపై కానీ ఇలాంటి పలు సమస్యలపై ప్రభుత్వాన్ని పలుమార్లు ప్రశ్నించినప్పటికీ ప్రభుత్వం దగ్గర ఎటువంటి స్పందన లేకపోవడంతో గత నెలలో తొలి దశ ఉద్యమాన్ని ప్రారంభించామని అయినా ప్రభుత్వం సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించకపోవడంతో నేడు మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించామని నరసింహ కుమార్ అన్నారు. ఉద్యోగులు జిపిఎఫ్ బిల్లులు సమర్పించి సంవత్సర కాలం గడుస్తున్న ఫలితం లేదని, 2021 నుండి నేటికి డి ఎలు పెండింగ్ లోనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగులను కనీసం సామాన్య ప్రజలుగా అయినా గుర్తించి బట్టన్ నిక్కి సమయానికి ప్రజల ఖాతాలో డబ్బులు జమ చేసినట్టు ప్రభుత్వ ఉద్యోగుల కొరకు ఒక బట్టన్ నిక్కి వారి సమస్యలను సత్వరం పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా ఏపీ జేఏసీ చైర్మన్ నరసింహ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మల్లికార్జున, జిల్లా ట్రెజరర్ పి ఎన్ బి రెడ్డి, రాష్ట్ర ఏపీ టి టి డి నాయకులు గాదన వెంకట నరసయ్య, ఏపీ రెవెన్యూ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జనార్దన్ రాజు, ఏపీ ఆర్ ఎస్ ఏ రాయచోటి డివిజన్ ప్రెసిడెంట్ రామాంజులు, సెక్రటరీ సురేష్, అన్నమయ్య జిల్లా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘ సెక్రటరీ ధనుంజయ రెడ్డి మరియు ఏపీ జేఏసీ అన్నమయ్య జిల్లా సభ్యులు పాల్గొన్నారు.

## జీతాలు పెంచితే ఆనందపడే ఉద్యోగులు : ఇప్పుడు జీతాలు పడితే ఆనందపడుతున్నారు

### - మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

సంబేపల్లె, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనలో ఉద్యోగుల జీతాలు పెంచితే ఆనందపడే వారని ఇప్పటి జగన్ పరిపాలనలో సక్రమంగా జీతాలు పడితే ఆనందపడే రోజులు ఉద్యోగలకు వచ్చాయన్నారు. సీఎం జగన్ పరిపాలనలో ప్రజలు రైతులు నమ్మకం కోల్పోయారని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధి లోని దుద్యాల గ్రామ పంచాయతీలో చిన్నకొడివాండ్లపల్లె, రెడ్డివారిపల్లె, కొండకింద హరిజనవాడ, మహ్మద్ నగర్, వడ్డిపల్లి, ఒదివీటివాండ్లపల్లె, వడ్డివాండ్లపల్లి, పూజారి వాండ్లపల్లె, బయనపల్లె, కోటకాడపల్లి, పల్లంవారిపల్లె, మోపురం పల్లి, బండివాళ్లపల్లెలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన మండల నాయకుల ఆధ్వర్యంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రమేష్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి దిరుగుతూ జగన్ అవినీతి పాలనపై ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. పరిపాలన చేతకాని సీఎం వల్ల ప్రతి నిత్యావసర వస్తువుపై ధరలు అమాంతం పెంచి ప్రజల పొట్ట కొడుతున్నారన్నారు. బస్సు ఛార్జీలు, మద్యం రేట్లు, ఇంటి పన్ను, చెత్త పన్ను, కరెంటు ఛార్జీలు చేత కాని పరిపాలన వల్లనే పెరిగాయని ఆయన అన్నారు. ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో మీరు చంద్రబాబుకు ఓటు వేసి సీఎం చేయాలని రమేష్‌రెడ్డి ప్రజలకు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎక్కడ చూసినా అభివృద్ధి జరగలేదని సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను సీఎం మభ్యపెడుతున్నారన్నారు. ముస్లిం మైనార్టీలకు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకున్న నాయకులు వారి సంక్షేమం మరిచారన్నారు. రంజాన్ పండగ సందర్భంగా చంద్రన్న కానుక ఇచ్చేవారని ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేయడం జరిగిందని ఇమాంలకు, మౌజంలకు వేతనాలు ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడిదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు సీఎం కాగానే యువతకు నిరుద్యోగ ఉపాధి వ్యవసాయ డ్వాక్రా తదితర సంక్షేమ పథకాలన్నీ కల్పిస్తామన్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో విద్యుత్తు దీపాలు సిమెంటు రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించామని తద్వారా గ్రామాల అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు చిన్నరెడ్డి యాదవ్, దుద్యాల మద్దిరెడ్డి రమేష్‌రెడ్డి జయరెడ్డి, బడేపల్లి రమణారెడ్డి, నూరు ఎకరాల రంగారెడ్డి, సుబ్బరాజు యాదవ్, మహబూబ్‌బాషా, అలీ మహ్మద్, దిన్నెపల్లె కొండారెడ్డి, దేవపట్ల భాస్కర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, రవినాయుడు, గోపినాథ్‌రెడ్డి, సహదేవరెడ్డి, శివప్రసాద్, సిద్దు శ్రీను, గ్రామ ప్రజలు తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

## నిరుపయోగంగా మారిన హజ్‌హౌస్

**- టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు**

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



తెదేపా హయాంలో నారా చంద్రబాబు నాయుడు మైనార్టీలకు పెద్ద పీట వేస్తూ కడప జిల్లాలో రూ.28కోట్లు వెచ్చించి రాష్ట్రంలో ఉన్న మైనార్టీల కోసం హజ్‌హౌస్ ఏర్పాటు చేశారు. వాడుకలోకి తీసుకొస్తే తెదేపాకు పేరు వస్తుందనే ఉద్దేశంతో పూర్తయిన హజ్‌హౌస్‌ను వాడుకలోకి తీసుకురాకుండా నిరుపయోగంగా ఉంచారని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు అన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి జిల్లాలో డిప్యూటీ సీఎం, మైనార్టీ శాఖా మం త్రి ఈ జిల్లాలో ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో మైనార్టీలకు ఉపయోగ పడేలా హజ్‌హౌస్‌ను ఏర్పాటు చేస్తే చంద్రబాబుకు పేరు వస్తుందనే నిరుప యోగంలో ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిం చాలని లేకపోతే వచ్చేది మా ప్రభుత్వమే మా హయాంలో ఇక్కడి నుంచి మైనార్టీలు హజ్ యాత్రకు వెళ్లే విధంగా చర్యలు చేపడతామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి అంటే అది తెదేపా ప్రభుత్వంలోనే ఉంటుందని తెలిపారు.

## సేవా స్తంబ్ రా్ష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా దాసరి సుధాకర్ ఏకగ్రీవ ఎన్నిక

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ అండ్ మైనార్టీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ రాష్ట్ర సర్వసభ్య సమావేశం గత మార్చి 26వ తేదీన కర్నూలు డా.బి.ఆర్.అంబేద్కర్ భవనంలో ఎన్నికల అధికారి జి.కె.డి.వరప్రసాద్‌రావు అధ్యక్ష తన ఏపీ రాష్ట్ర సేవ స్తంబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా కడపకు చెందిన దాసరి సుధాకర్‌ను రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన ఏపీ రాష్ట్ర సేవా స్తంబ్ కార్యవర్గాన్ని న్యూ ఢిల్లీ సేవా స్తంబ్ జాతీ య అధ్యక్షులు కె.నాగేశ్వరరావు ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని ఏపీ రాష్ట్ర ఉన్నతాధి కారులకు కలెక్టర్లకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర సేవా స్తంబ్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఎన్నికైన దాసరి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రం లోని అన్ని జిల్లాల ఎస్సీ, ఎస్టీ, బీసీ అండ్ మైనార్టీస్ ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లవేళలా సేవలు అందిస్తానని తెలిపారు.

## ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ గుర్తింపు

**- ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సాజిద్ హుసేన్**

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ గుర్తింపు వచ్చిందని ఇది అందరికీ శుభవార్త అని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సాజిద్ హుసేన్ అన్నారు. స్థానిక ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్‌సీపీ, ఎంసీ, టీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు గుర్తింపు తొలగించారని కాంగ్రెస్, బీజేపీ, ఆమ్‌ద్మీ పార్టీ, సీపీఎం మిగతా కొన్ని పార్టీలకు ఆల్ ఇండియా నేషనల్ పార్టీలుగా గుర్తించారని తెలి పారు. రాబోయే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అన్ని రాష్ట్రాలలో పోటీ చేస్తుం దన్నారు. ప్రభుత్వం ఉన్న రాష్ట్రాల్లో ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠ శాలలో విద్య, వసతులు అద్భుతంగా చేయడం జరిగిందని 22 యూనిట్లు ఉచిత విద్యుత్తు, ఉచిత నీరు ఇస్తున్నామని తెలిపారు. ఉచిత క్లినిక్‌లు 50 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ వస తులు మందులు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## ముస్లిం మైనార్టీలకు తెదేపా చేసిందేమీ లేదు

**- వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్జల్‌ఖాన్**

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



తెదేపా హయాంలో ముస్లిం మైనార్టీలకు చంద్రబాబు చేసిందేమీ లేదని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్జల్‌ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక మారుతీ నగర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే ముస్లింకు భద్రత అని చంద్రబాబు చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకొని 2014లో విజయం సాధించిన చంద్రబాబు ముస్లిం మైనార్టీలను పూర్తిగా పక్కన పెట్టారన్నారు. నారా హమారా సభలో ప్లకార్డులు చూపిన నేరానికి ముస్లిం యువకులపై దేశద్రోహం కేసులు పెట్టిన ఘనత చంద్రబాబుదే అన్నారు. కేసులను వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఎత్తివేయడం జరిగిం దన్నారు. ముస్లిం మైనార్టీలు గెలవగలిగే స్థానాలను చంద్రబాబు వారికి ఇవ్వ లేదని వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే గెలవగలిగే స్థానాలను ముస్లింలకు ఇచ్చి నలుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు ఒక డిప్యూటీ సీఎం, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ పదవులు ఇచ్చి గౌరవించారన్నారు. చంద్రబాబును ముస్లిం మైనార్టీలు ఎప్పటికీ నమ్మరన్నారు. ఇప్పటికైనా ఆయన ముస్లింల పట్ల మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలన్నారు

## పీలేరులో ఫుడ్ పార్కు ఏర్పాటుకు నిర్ణయం

**-స్థలం కేటాయింపు కోసం తహశీల్దారును కలిసిన డీహెచ్‌ఓ రవిచంద్ర**

**పీలేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**



కొన్నేళ్లుగా కేవలం ఎన్నికల హామీగా మిగిలిపోతున్న పీలేరు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు ఎట్టకేలకు కార్యరూపం దాల్చే అవకాశం కనిపిస్తుంది. మండ లంలోని వేపులబైలు, దొడ్డిపల్లె, ముదుపులవేముల పంచాయతీలలో విస్తరించి ఉన్న ఏపీఐఐసీ లేఅవుట్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటుకు 30 ఎకరాల భూమి అవసరమని వెంటనే భూమిని గుర్తించామని జిల్లా ఉన్నతాధికారులు పీలేరు తహశీల్దారును ఆదేశించారు. అంతేకాకుండా జిల్లా ఉద్యాన శాఖాధికారి రవి చంద్ర బుధవారం ఈమేరకు పీలేరు తహశీల్దారు రవిని కలిసి భూముల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. దీంతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు ప్రక్రియలో కదలిక వచ్చినట్టేనని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బోదేషావలి తెలిపారు. జిల్లాల విభజన తరువాత ఏర్పాటుచేసిన అన్నమయ్య జిల్లా వ్యవసాయ మండలిలో సభ్యులు పీలేరు వాసి ప్రకతి వ్యవసాయ నిపుణులు బోదేషావలి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటుపై పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. సలహామండలి సమావేశాల్లోనూ పలుమార్లు ఈవిషయాన్ని లేవనెత్తి పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాల్సిందిగా అధికారులను ఒప్పించారు. దీంతో ఏపీఐఐసీ లేఅవుట్ లో పరిశ్రమ ఏర్పాటుకు అనుకూలమైన పరిశ్రమలు గుర్తించాల్సిగా గతంలో కలెక్టర్ గిరిషాపీఎస్ పీలేరు తహశీల్దారు రవిని ఆదేశించారు. ఆభూములను ఇతర అవసరాలకు వినియోగించుకోవడంతో పరిశ్రమ అంశం మరుగనపడి పోయింది. ఈనెల 17న పీలేరులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ పర్యటన ఉన్నందున ఆపనుల్లో బిజీగా ఉన్నామని ఆకార్యక్రమం పూర్తైన వెంటనే పనులు ప్రారంభిస్తామని తహశీల్దారు రవి డీహెచ్‌ఓకు తెలిపారు. ఈసందర్భంగా డీహెచ్ రవిచంద్ర, బోదేషావలి విలేకరులతో మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు పరిధిలో దాదాపు రూ.300 కోట్లతో మామిడి, జామ, దానిమ్మ, బొప్పాయితో పాటు మరికొన్ని పండ్ల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయిం చిందని పీలేరులో కకార్యరూపం దాల్చనుందని వెల్లడించారు. త్వరలోనే వాటి పనులు ప్రారంభమవుతాయని పరిశ్రమలు ఏర్పాటు జరిగితే ఆప్రాంతంలోని రైతాంగ పంటలకు మంచి ధరలు లభించడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో పీలేరు హెచ్‌ఓ సుకు మార్‌రెడ్డి పాల్గొన్నారు.

## నడివీధి గంగమ్మ మూడో వార్షికోత్సవం

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



కడప నగరం హనుమప్పవీది శ్రీశ్రీశ్రీ నడివీధి గంగమ్మ మూడో వార్షికో త్సవం సందర్భంగా గంగమ్మ తల్లికి చైత్రశుద్ధి సప్తమి నాడు బుధవారం ఉదయం 5 గంటలకు పంచామృతాభిషేకం, 8 గంట లకు 450 మంది ముత్తైదువులకు అమ్మవారి తరుపున ఒడిబియ్యం కార్యక్రమం జరిగింది. సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు భక్తులు అమ్మవారికి తమ ఇంటి నుంచి తెచ్చిన ఒడిబియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా నడివీది గంగమ్మ తల్లి ఉత్సవ కమిటీ గోపాల్ సింగ్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి నడివీధి గంగమ్మ తల్లికి చల్ల కార్యక్రమం, గణపతిపూజ, పుణ్యావాచనం, మండపారాధన, ఆయుష్ హోమం, పూర్ణాహుతి, లఘు వివాహమాలలు మార్పి డి నిర్వహించడం జరుగుతోందన్నారు. 11న ఛండీహోమం, పూర్ణాహుతి నిర్వ హించడం జరిగిందన్నారు. సాయంత్రం సకల దేవతా స్వరూపిణి అయిన గోమా తకు శ్రీమంతం చేశామన్నారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ పుణ్య కార్యం..

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బుధవారం జనవికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్య క్షుడు తాహిర్ ఆధ్వర్యంలో స్థానిక మారుతీ నగర్ లోని జనవికాస్ సేవా సమితి కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రముఖ వైద్యులు సహాయం ఎంఎం హాస్పిటల్ అధినేత డా.మహబూబ్‌పీరా, డా.ఆసీఫ్, డా.రబ్బానీ హాజరై మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం పుణ్యకార్యమని పేర్కొ న్నారు. విందులో పలువురు హిందువులు, ముస్లింలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

**మదనపల్లెక్రైం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



అనుమానాస్పద స్థితిలో మదనపల్లె రూరల్ తట్టివారి పల్లె చెరవులో పడి గుర్తుతెలియని వృద్దురాలు మృతి చెందింది. చెరువులో మృతదేహం తేలుతుండడంతో స్థాని కులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సిఐ సత్య నారా యణ, ఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని స్థాని కుల సాయంతో మృతదేహాన్ని వెలికితీయించారు. వృద్దురాలి వయస్సు 60 నుంచి 65 మద్య ఉండవచ్చునని ఆచూకి తెలిసిన వారు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## బత్తాల లింగమూర్తికి 'పూలే సేవా రత్న' బిరుదు రావడం హర్షణీయం

**- జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు**

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తాల లింగమూర్తికి పూలే సేవా రత్న బిరుదు రావడం హర్షణీయమని జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు అన్నారు. బీసీ సంక్షేమ సంఘానికి విశిష్ట సేవలు అందించి ప్రజల ఆదరాభిమానాలు పొందడం ఎంతో ప్రశంసనీయమన్నారు. అవార్డు భవిష్యత్తులో లింగమూర్తికి మరిన్ని సేవలు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం లింగమూర్తిని గోవిందు నాగరాజు ఘనంగా సన్మానించి, వారికి ప్రత్యేక అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారులకు దుస్తులు పంపిణీ

**వేంపల్లె, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



కడప సెహత్‌మండ్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఉచిత దివ్యాంగుల కేంద్రంలోని చిన్నా రులకు దుస్తులు పంపిణీ చేసినట్లు ఐఈఆర్టీ యశోద తెలిపారు. బుధవారం దివ్యాంగుల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఉర్దూ హైస్కూల్ హెచ్ఎం ఖాజాపర్వీన్, డాక్టర్ షాఫిన్‌లు హాజరై వారి చేతుల మీదుగా దుస్తులతో పాటు రంజాన్ పండుగ సరుకులు పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ సెహత్‌మండ్ ఫౌండేషన్ ఛైర్మన్ నిజాముద్దీన్, సం ఘమిత్ర ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ సేవలు మరువలేనివని, దివ్యాంగ చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు దుస్తులు, చీరలు పంపిణీ చేయడం ఎంతో గర్వించదగ్గ విష యం అని ఆమె వ్యక్తం చేశారు. అలాగే దివ్యాంగుల కేంద్రంలో చదువుతున్న విద్యార్థులకు అండగా నిలవాలని కోరారు. అందుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ ప్రకాష్‌రెడ్డి, అబ్దుల్ ఖాదన్, సుజాత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కెఎస్ఆర్ఎంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**కడప, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



కడప నగర శివారులోని కెఎస్ ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో, కళాశాల మాజీ అధిపతి, శాసనమం డలి, శాసనసభ్యులు కీర్తిశేషులు కం దుల శివానంద రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకొని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) అధ్యక్షతన, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నేడు ఉచి త మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ప్రముఖ కంటి వైద్యురాలు డాక్టర్ టి.శశిబిందు (గాయ త్రి నేత్రాలయం) కడప వారు విచ్చేసి కళాశాల అధ్యాపక సిబ్బందికి, విద్యార్థినీ విద్యార్థులకు, పరిసర ప్రాంత స్థానిక నివాసులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు, చేసి పలు సలహాలను, సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.శశి బిందు మాట్లాడుతూ మానవుని దృష్టిలోపానికి గల ప్రధాన కారణం డయాబెటిస్ వల్ల కంటి శుక్లము, గ్లాకోమా, అందత్వానికి దారితీస్తాయని తెలి పారు.. అనంతరం వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఇందులో కంటి వైద్య పరీక్షల కోసం సుమారుగా 365 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ,ట్రెజరరీ కందుల రాజేశ్వరమ్మ, మేనే జింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల రెడ్డి (నాని), ప్రధాన ఆచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి , అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్ కుమార్, వివిధ శాఖల అధిపతులు, ప్రోగ్రాం సమన్వయకర్త జె.సురేష్ బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, స్థానిక నివాసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం

**పీలేరు,ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగంగా అమలవుతున్న అనేక రకాల పనులు సకాలంలో అమలు చేస్తూ ప్రజ లకు దగ్గరవుతున్న ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, వైసీపీ యువనాయకులు వేంపల్లె బావాజీలు అన్నారు. బుధవారం ఫత్తేగడ పంచాయతీలోని కుక్కలొడ్డు, బాలయ్యకుంట వడ్డిపల్లె, ఫత్తేగడ పంచాయతీలలోని పలు గ్రామాలలో ఇంటింటికి జగనన్న స్టిక్కర్లు అతికించారు. ఈసందర్భంగా బావాజీ మాట్లాడుతూ కలికిరి మండల పరిధిలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలతో పాటు విద్యార్థులకు ఫీజు రీయం బర్సుమెంటు సకాలంలో అందించి సంక్షేమ పథకాలు సకాలంలో అమలు చేస్తు న్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి ఆదేశా లతో మిథున్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే చింతల సూచనలతో కలికిరి మండల పరిధిలో మైనారిటీలకు షాదీఖానాలు, మంజూరు చేయించి మసీదుల అభివద్ధి నిధులు మంజూరుచేసి పలు రకాల అభివద్ధికార్యక్రమాలతో పాటు రంజాన్ మాసంలో పవిత్రంగా నమాజ్ చేసే నమాజ్ కట్టకు కూడా నిధులు మంజూరు చేయడమే కాకుండా పనులు వేగవంతంగా పూర్తిచేసి రంజా న్ పండుగకు ప్రారం భించడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పలువురు యువతతో పాటు ముఖ్యమైన వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉర్దూ జాతీయ పరీక్షకు ఎంపికైన విధ్యార్థిని

**గుర్రంకొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



2022, 2023 విద్యా సంవత్సరంలో నిర్వహిం చిన ఎన్ఎంఎం. ఎస్ పరీక్ష ఫలితాలలో గుర్రంకొండ ఉర్దూ పాఠశాల విద్యార్థిని ఎంపికైంది. వివరాలు ఇలా వున్నాయి. గుర్రంకొండ జెడ్‌పి హెచ్ఎస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎస్. రజియా సుల్తానా, జాతీ య కాలర్‌షిప్‌కు పరీక్ష రాసి 97 మార్కులు సాధించి ఎంపిక అవ్వడం జరిగింది. పాఠశాల ఎస్.యమ్.సి కమిటీ ఛైర్మన్ యస్. సైదుల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రంకొండ సర్పంచ్ డి. జమీర్‌అలీఖాన్ ఎంపిటిసి ఖదీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించి ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీకామాక్షి వైద్యనాథేశ్వర శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామివార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు

**- గోడ పత్రికలు విడుదల చేసిన ఎమ్మెల్యే, ఎంపీ**

**కమలాపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధిగాం చిన దక్షిణ కాశీగా పిలువబడే పుష్పగిరి క్షేత్రం పవిత్ర పంచనదీ సంగమపావన పినాకినీ నది తీరాన శివకేశవ అభేదక్షేత్రం గా వెలసి ప్రసిద్ధిగాంచుచున్నది. కొండపైన దేవాలయంలో శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి వారు ఒకే ప్రాకారమున వెలసి నిత్యపూజలతో అఖండ తేజోవంతమై విరాజిల్లుతున్న ఈ దేవాలయం శ్రీశైల మహాక్షేత్రానికి నైరుతి ఉపద్వారంగా పిలవ బడుతున్న ఈ క్షేత్రం కాశీతో సమానమైనమని ఎంతో మంది మహర్షులు ముసు లు పుష్పగిరి క్షేత్రం గురించి ప్రస్తావించారు. స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ శోభకృత్ నామ సంవత్సరం చైత్ర బహుళ త్రయోదశిన క్షేత్రంలో శ్రీకామాక్షి వైద్యనాథేశ్వర శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 18వ తేదీ నుంచి 27వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. 23న ఆదివారం అక్షయ తృతీయ సందర్భంగా భారతి సిమెంట్ వారి సౌజన్యంతో ఫ్లడ్‌లైట్ల వెలుతురులో సాయం త్రం 5 గంటల నుంచి బండలాగుడు పోటీలు గరుడ వాహనం 24వ తేదీన ముత్యాల తలంబ్రాలతో అత్యంత వైభవంగా కల్యాణోత్సవం, 25న రథోత్స వం, 27న చక్రస్నానం, పుష్పయాగం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా బుధవారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి గోడ పత్రిక లు, ఆహ్వాన పత్రికలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్, ఆలయ అర్చకులు, కమలాపురం వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కులపై అవగాహన సదస్సు

**కడప లీగల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**

గిరిజన హక్కులపై అవగాహన కార్యక్రమం మరియు వారి ఫిర్యాదుల పరిష్కారం కోసం వారికి న్యాయ సహాయం అందించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవవాదికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె చెన్నూరు మండలం దౌలతాపురం యానాది కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఉచిత న్యాయ సహాయం, గిరిజన ప్రజల హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం ఒంటిరియో సెకండరీ స్కూలు టీచర్స్ ఫెడరేషన్ కెనడా వారి ఆర్థిక సహాయంతో జన పరిషత్ సంస్థ ప్రెసిడెంట్ జోసఫ్ చప్పాలయ్య వారి సహకారంతో విద్యార్థులకు 10 బెంచీలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీ సురేష్ సహాయం, మండల విద్యాశాఖాధికారి శ్రీమతి షర్మిలా రాణి, ఎంపీపీ స్కూలు హెడ్మాస్టర్ జయరాజు, స్కూలు టీచర్ మనోహర్‌రెడ్డి, జన పరిషత్ ప్రెసిడెంట్ జోసెఫ్ చెప్పలయ్య, పోలీసు సిబ్బంది గిరిజనులు, గిరిజనుల పిల్లలు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్‌కు అడుగడుగునా నీరాజనాలు

**తంబళ్లపల్లె, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి అడు గడుగునా అన్ని వర్గాల నుంచి నీరాజనాలు పలుకుతున్నట్లు సచివాలయ కన్వీనర్ జ్యోతి కుమారి తెలిపారు. బుధవారం తంబళ్లపల్లెలోని విశ్వనాథవీధి, బీసీ కాలనీ, శ్రీనివాసకాలనీ, ప్రేమనగర్, తూర్పు హరి జనవాడ, చర్చీవీధి, సాలివీధి, సుభాష్‌వీధిలో ముమ్మరంగా మా నమ్మకం నువ్వే జగన్, మా భవిష్యత్తు నువ్వే కార్యక్రమాలకు మహిళలు, యువత నుంచి విశేష స్పందన లభించినట్లు వారు తెలిపారు. ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయా లేదా ఈ పథకాలు మీకు నచ్చాయా లేదా, భవిష్యత్తులో ఇవి కొనసాగించాలా అని అడిగి వారి నుంచి సమాధానాలు రాబట్టుకున్నారు. అదే విధంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పనితీరుపై సంతృప్తిగా ఉన్నారా లేదా అని ప్రశ్నావళి అందించి వారి నుంచి సమాధానం రాబట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా మైనార్టీ నాయకుడు జమాల్ బాషా, తంబళ్లపల్లె సర్పంచ్ నీలూఫర్, కన్వీనర్ రామ్మూర్తి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చుటకు మజ్జిగ వితరణ కేంద్రాలు అభినందనీయం

**- జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా॥ అంబవరం ప్రభాకర్ రెడ్డి**

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



వేసవి కాలం ప్రారంభం నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనే య స్వామి దేవాలయం తరుపున గత 4 సంవత్సరాలుగా చలివేంద్రాలు ఏర్పా టు చేయడమే కాకుండా ప్రతి రోజూ సుమారు 500 మందికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని దాతల సహాయ సహకారాలతో ఏర్పాటుచేయడం అభినందించదగ్గ విషయం అని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా॥ అంబవరం ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం డా॥ అంబవరం ప్రభాకర్ రెడ్డి సహకారంతో మజ్జిగ విత రణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారికి చలివేంద్రం నిర్వాహకులు వి.వి.ర మణతో పాటు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్‌తో పాటు పలువురు సాదరంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాను భాగస్వామినై అందరి సహాయ సహకారంతోటి నడవడం మంచి శుభ పరిణామం అని, ఇలాంటి గొప్ప పుణ్య కార్యక్రమాలను రానున్న కాలంలో మరింత మంది ఇలాంటి కార్యక్రమాలకు నాంది పలికి సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ బైసాని శంకర్ రెడ్డి, గంగసాని సాంబశివారెడ్డి, లాయం యోగయ్య, మణ్యం కోదండరామి రెడ్డి, అనుమలశెట్టి సిద్దయ్య, వల్లంకొండు అనిత్, సుధాకర్, నేలపాటి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎస్సైగా చిరంజీవి బాధ్యతల స్వీకరణ..

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు రూరల్ ఎస్సైగా చిరంజీవి బుధవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతల పట్ల తన బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## 14న అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు

**పెండ్లిమర్రి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం స్వస్తిశ్రీ చాంద్రమాస శ్రీ శోభకృత్ నామ సంవత్సరం చైత్రమాసం నవమి రోజు అనగా ఈనెల 14 శుక్రవారం ఉదయం 7 గంటలకు శ్రీశ్రీశ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయం నందు గణపతి పూజ, అమ్మవారి పూజ, అయ్యప్ప అభిషేకం మరియు నాణెముల పుష్పాభిషేకం జరుగుతుందని ఆలయ అర్చకులు బాబుస్వామి తెలిపారు. భక్తాదులు స్వామి వారి కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అభిషేక నాణేములు తీసుకోవాల్సిందిగా కోరారు. అలాగే 10 గంటలకు అన్న సమారాధన జరుగుతుందన్నారు. ప్రతి నెలా పౌర్ణమి రోజున దాతల సహకారంతో అన్నదానం జరుగుతుందన్నారు.

## విద్యార్థులకు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్‌పై అవగాహన కార్యక్రమం..

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



కడప నగరం బాలాజీనగర్ లోని శ్రీ వెంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాల జీ కళాశాలలో టెక్ వేద టెక్నాలజీస్ సంస్థ ప్రతినిధులు బుధవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ప్రాధాన్యత వివరించి అక్కడ విద్యార్థులకు వారి ప్రత్యేకతలపై అవగాహన కల్పించారు. కడప జిల్లాలో రెండు సంవత్సరాలుగా కంప్యూటర్ కోర్సులపై శిక్షణ ఇస్తూ ప్లేస్‌మెంట్స్‌కి గైడెన్స్ ఇస్తున్నామని ఎస్‌వీసీఈ కాలేజీ విద్యార్థులకే కాకుండా కడప జిల్లాలో ఇతర కాలేజీ విద్యార్థులకు కూడా ఇటువంటి శిక్షణ అందించి వారి ఉద్యోగ ప్రయత్నాలు సఫలీకృతం చేయడమే టెక్ వేద టెక్నాలజీస్ సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ వీర సుదర్శన్‌రెడ్డికి, హెడ్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్ జి.శ్రీనివాసులు, హెడ్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ మిషిన్ లెర్నింగ్ డిపార్ట్‌మెంట్ పి.ఎ.రమేష్ మరియు హెడ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ బి.ప్రవీణ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిదులు సునీల్, కిశోర్, దినేష్‌లు పాల్గొన్నారు.


**కెనరా బ్యాంక్ Canara Bank** (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate

**కడప మెయిన్-II బ్రాంచ్, 7 రోడ్స్, కడప-516001. ఫోన్: 9440905385.**

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా పూర్వం సిండికేట్ బ్యాంక్, కడప స్టేషన్ రోడ్డు బ్రాంచ్ (ఇప్పుడు కెనరా బ్యాంక్, కడప మెయిన్-II బ్రాంచ్‌లో వీలినం అయినది) యొక్క PIGMY/ NND ఏజెంట్ అయిన **శ్రీ గోలి చంద్రమోహన్, తండ్రి: గోలి సుబ్బారాయుడు** గారు పదవి విరమణ కొరకు కెనరా బ్యాంక్ కడప మెయిన్-II బ్రాంచ్, 7 రోడ్స్, కడప వారికి ధరఖాస్తు చేసుకోవడమైనది.

కావున పైన తెలిపిన PIGMY/ NND ఏజెంట్ అయిన **శ్రీ గోలి చంద్రమోహన్, తండ్రి: గోలి సుబ్బారాయుడు** ద్వారా డిపాజిట్ చేసుకోబడిన మీ ఖాతా నిల్వలను సరిచూసుకొని ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజుల లోపు మా బ్రాంచ్‌ను సంప్రదించవలసినదిగా మనవి. ఈ నోటీసు ప్రచురించబడిన 30 రోజుల తరువాత కెనరా బ్యాంక్, కడప మెయిన్-II బ్రాంచ్ వారు ఎటువంటి బాధ్యత వహించరు. ఇక మీదట పైన తెలిపిన ఏజెంట్ వద్ద కెనరా బ్యాంక్‌కు సంబంధించి ఎటువంటి లావాదేవీలు చేయరాదని కోరడమైనది.

తేదీ: 11-04-2023, ప్రదేశం: కడప — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**- లేనిపక్షంలో ఉద్యమం ఆగదు**

**- ఏపీజేఏసీ అమరావతి స్టేట్ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు డిమాండ్**

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



ఏపీలో ప్రభుత్వ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డు, కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులలో ఉన్న అసంతృప్తిని ఆవే దనను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఉద్యోగుల న్యా యమైన డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేయాలని లేదంటే ఈ ఉద్యమం ఇంతటితో ఆగదని ఏపీజేఏసీ అమరావతి స్టేట్ సెక్రటరీ జనరల్, ఏపీపీటీడీ(ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు తెలిపారు. ఏపీజేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన మలిదశ ఉద్యమ కార్యాచరణలో భాగం గా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో భాగం గా కడప కలెక్టరేట్ వద్ద బుధవారం ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై ఏపీజేఏసీ అమరావతి కడప జిల్లా ఛైర్మన్ జీవన్, ప్రధాన కార్యదర్శి కె.కె.కుమార్, కోశాధికారి రొనాల్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పలి శెట్టి దామో దరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంబం ధించి ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపైన రాష్ట్రంలో ఉన్న నాలుగు లక్షల పెన్షనర్లకు ఉన్న ఇబ్బందులు, సమస్య లపైన ఫిబ్రవరి 13న ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికిచ్చిన 50 పేజీల మెమోరాండంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన మెమోరాండం మార్చి 7న మంత్రివర్గ ఉప సంఘం మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో చర్చలు సందర్భంగా ఇచ్చిన హామీలలో సరైన స్పష్టం ఇవ్వలేదని ఆ రోజు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు సంబంధించిన ప్రభుత్వం వాడుకున్న డబ్బులు జీపీఎఫ్ మరియు ఏపీజీఎల్ఐ సంబంధించి, ఆర్టీసీ ఉద్యోగులకు ఓటీలు, మెడికల్ రీఎంబర్స్‌మెంట్, ఈహెచ్ఎస్ ఆసుపత్రులకు చెల్లిం చాల్సిన బకాయిలు కొంత మేరకైనా మా పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అయితే ఆ చెల్లింపులలో భాగంగానే అసలు వాస్తవానికి ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన డబ్బులు ఎన్ని వేల కోట్లు వాడుకున్నారు, ఇంకా ఎన్నివేల కోట్లు చెల్లింపులు చేశారు. ఇంకా ఎంత బకాయిలు ఉన్నారు. అర్న్‌డ్ లీవులకు ఎంత చెల్లించాల్సి ఉంది. పెండింగ్ ఉన్న నాలుగ డీఏ అరి యర్స్‌కు ఎంత చెల్లించాలి, పీఆర్సీ అరియర్స్‌కు ఎంత చెల్లించాలి, పెం డింగ్‌లో ఉన్న మూడు కొత్త డీఏలు మరియు పెన్ష నర్లకు చెల్లించాల్సిన డీఏలు ఎప్పటిలోగా ఇస్తారో వీట న్నింటిపై అంశాల వారీ రాతపూర్వకంగా ఏది ఎప్పు డు చెల్లిస్తారో కూడా టైం షెడ్యూల్ అడిగితే దానిపై ఇంత వరకు స్పష్టత ఇవ్వలేదు. అంతే కాకుండా మార్చి 24న ఈహెచ్ఎస్ కార్డులు ఉద్యోగులకు, పెన్ష నర్లకు ఉపయోగం లేకుండా పోతున్నాయి. దీనిపై చర్యలు తీసుకొని మెరుగైన వైద్యం డబ్బులు నెల నెలా రికవరీ తీసుకొని కూడా సరైన వైద్యం అందడం లేదన్న ఆరోపణలపైన, పీఆంర్సీ అరియర్సును రిటైర్ అయిన తరువాత ఇస్తామంటున్న అంశాలపై స్పష్టం గా ఉద్యోగ సంగాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ ఆ రోజు అంగీకరించిన అంశాలపై కూడా ఇంత వరకు లిఖితపూర్వకంగా ఇవ్వకపోవడం వల్లనే ఈ ఉద్యమ కార్యాచరణ మలిదశకు చేరిందని ఇప్పటికైనా ప్రభు త్వం ఉద్యోగులు/పెన్షనర్లు సమస్యలు పరిష్కారంలో చిన్నచూపుతో నిర్లక్ష్యంగా వ్యవమరించకుండా త్వరిత గతిన సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యోగుల్లో ఉన్న సహనం కోల్పోయి ఉద్యమం ఉదృతం అయ్యే అవకా శాలు ఉంటాయని, ఈ ఉద్యమం వలన ప్రభుత్వానికి కానీ, ప్రజలకు గాని ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సరే దాని పర్యావసనాలు ప్రభుత్వమే బాధ్య త వహించాల్సి ఉంటుందని ఏపీజేఏసీ అమరావతి సెక్రటరీ దామోదరరావు అన్నారు.

**ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రధాన డిమాండ్లు..**

ఒకటో తేదీన జీతాలు/పెన్షన్లు చెల్లించాలి, 11వ పీఆర్సీ ప్రతిపాదించిన స్కేల్స్ బయట పెట్టాలి, పెండింగ్‌లో ఉన్న 4 డీఏల అరియర్స్ చెల్లించాలి, 11వ పీఆర్సీ అరియర్స్ చెల్లించాలి, 12వ పీఆర్సీ కమిషనర్ వెంటనే నియమించాలి, పెండింగ్‌లో ఉన్న మూడు కొత్త డీఏలను విడుదల చేయాలి. పెన్షనర్లకు చెల్లించాల్సిన డీఆర్‌లను వెంటనే చెల్లించాలి, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి, కాంట్రాక్టు ఉద్యో గులను క్రమబద్ధీకరించాలి, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగు ల జీతాలు పెంచాలి, ఈహెచ్ఎస్ ద్వారా క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ పూర్తి స్థాయిలో అమలు జరపాలన్నారు. కొత్త జిల్లా కేంద్రాలన్నిటిలోనూ 16% హెచ్ఆర్ఏ ఇవ్వాలి. బుధవారం జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ నాయకులు రోనాల్డు శ్యాముల్ రాజ్, కార్మిక పరిషత్ నాయకులు పురుషోత్తం, బాలగంగిరెడ్డి, పీసీ శేఖర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఐఎం.రావు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ అధ్యక్షులు కె.కె.కుమార్, జోనల్ కార్యదర్శి ఎన్.రాజశేఖర్, కడప జిల్లా అధ్యక్షులు జోన్ బాబు, కార్యదర్శి రామమూర్తి, నాన్ ఆపరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రంగనాథ్, అంకిరెడ్డి, రవినాయక్, సుబ్బారెడ్డి, సుబ్బయ్య, మురళీతో పాటు జిల్లాలో ఆరు డిపోలకు చెందిన రీజనల్ కమిటీ సభ్యులు, డిపో అధ్యక్ష, కార్యదర్శులు, గ్యారేజీ కార్యదర్శులు తదితరులతో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

## మంత్రితో పూతలపట్టు వైసిపి పరిశీలకులు భేటీ

మదనపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణం, భూగర్భ గనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో మదనపల్లె మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వైసిపి పరిశీల కులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి బేటీ అయ్యారు. బుధవారం తిరుపతిలో అన్న మయ్య తిరుపతి, చిత్తూరుజిల్లాల నియోజకవర్గ పరిశీలకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పూతలపట్లు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్‌ను చూసి తిప్పారెడ్డి బాగున్నారా అని ఆప్యాయంగా పలకరించారు. వైఎస్ఆర్ సిపిపై పూతల పట్టు నియోజకవర్గంలో ప్రత్యేకంగా తిప్పారెడ్డితో మంత్రి చర్చించారు. మదనపల్లె నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకం కావాలని ఈ సందర్భంగా తిప్పారెడ్డికి మంత్రి సూచించారు.

## వైసిపి పరిశీలకుల సమావేశంలో మంత్రితో ఆనంద పార్థసారధి

మదనపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



చిత్తూరు నియోజకవర్గ వైసిపి పరిశీలకులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో బేటీ అయ్యారు. బుధవారం తిరుపతిలోని పిఎల్ఆర్ గ్రౌండ్‌లో జరిగిన నియోజకవర్గ పరిశీలకుల సమావేశంలో పాల్గొన్నారు. తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన నియోజకవర్గా వైఎస్ఆర్ సిపి పరివీలకులు సమావేశం జరిగింది. ఈ సమావేవంలో పాల్గొన్న చిత్తూరు నియోజకవర్గ పరిశీల కులు ఆనంద పార్థసారధి మంత్రికి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి నేరవేర్చారన్నారు. మళ్లీ రాష్ట్రప్రజలు సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు.

## ఆరోగ్య కేంద్రాలు వందశాతం లక్ష్యాలు సాధించాలి

### డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



పట్టణంలోని ఆరోగ్య కేంద్రాలు వందశాతం లక్ష్యాలు సాధించాలని జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డిపిఎంఓ ఎన్‌హెచ్‌ఎం) డాక్టర్ లోక వర్ధన్ అన్నారు. బుధవారం డాక్టర్ లోకవర్ధన్ పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, డిఈఓలతో సమీక్ష సమావేశం రామారావుకాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ యూపిహెచ్‌సిలలో రోజువారి ఓపిసేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హాస్పిటల్ డెవలప్‌మెంటు సొసైటి కమిటీ ఏర్పరచుకొని జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ సామాజిక దూరం, శానిటైజర్ వాడుకోవడం, మాస్కులు ధరించడం చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ జేరుషా, డాక్టర్ ముదాశిర, డాక్టర్ సాయితేజ, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫి డిఈఓలు భాస్కర్, చంద్ర శమ పార్మసిస్టులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఓ సహా ఆరుగురిపై చీటింగ్ కేసు

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

కడప జిల్లా పులివెందులకు చెందిన సబ్‌రిజిస్టర్ అధికారి(ఎస్ఆర్ఓ)తో సహా ఆరుగిరిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సిఐ మురళీక్రిష్ణ తెలిపారు. సిఐ కథనం మేరకు మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లెకు చెందిన కట్టా సులోచన, మార్వారి అబ్బయ్యగారివీధికి చెందిన వెంకటేష్‌నాయుడుల మధ్య కొంతకాలం నుంచి సర్వేనెంబర్ 36/1లో స్థలం విషయమై వివాదం నడుస్తోంది. అయితే సులోచన ఆమె అనుచరులు మదనపల్లెలోని అనపగుట్టకు చెందిన గోవిందు, సత్యసాయి జిల్లా కదిరికి చెందిన గుడిగళ్ళ మోహన్, భాస్కర్, జి.మోహన్‌లు కొద్దిరోజుల క్రితం పులివెందుల ఎస్ఆర్ఓతో కలసి ఫోర్జరీసంతకాలతో జనరల్ పవర్ ఆఫ్ పట్టా(జీపిఏ)ను తయారు చేసుకొని స్థలాన్ని విక్రయించారని ఆరోపిస్తూ కోర్టును ఆశ్రయించి ఫిర్యాదు చేశ్యాడు. దీనిపై స్పందించిన న్యాయస్థానం బాధ్యులపై తక్షణం కేసు నమోదు చేయాలంటూ రెండవ పట్టణ పోలీసులకు సూచించింది. దీంతో పులివెందుల ఎస్ఆర్ఓతో సహా సులోచన, ఆమె అనుచరులు గోవిందు, గుడిగళ్ళ మోహన్, భాస్కర్, జి.మోహన్‌లపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సిఐ పేర్కొన్నారు.

## కమర్షియల్ టాక్స్ కడప నూతన జేసీగా కల్పన

కడప, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

రాష్ట్ర కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ సాధారణ బదిలీల్లో భాగంగా బుధవారం నాడు చీఫ్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్ ఆంధ్ర ప్రదేశ్ కార్యాలయం నుండి సాధారణ బదిలీ ఆర్డర్ లిస్ట్ అందుబాటులో ఉంచారు, దీనిలో భాగంగా కడప డివిజన్ జాయింట్ కమిషనర్ ఎస్టి గా పనిచేస్తున్న పి రామకోటేశ్వరరావు ను సిసిఎస్టికి జాయింట్ కమిషనర్ గా బదిలీ చేశారు ఆ స్థానంలో కడప జాయింట్ కమిషనర్ ఎస్టీగా జి. కల్పనకు పోస్టింగ్ ఇచ్చారు ప్రస్తుతం జాయింట్ కమిషనర్‌గా సిసిఎస్టిలో నిధులు నిర్వహిస్తున్నారు, సాధారణ పరిపాలన ట్రాన్స్ఫర్స్ లో భాగంగానే ఈ మార్పులు జరిగినట్లు చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ ఆంధ్ర ప్రదేశ్ కార్యాలయం వారు తెలిపారు

## వైభవంగా తెట్టు పాలేటమ్మ పగలు జాతర

కురబలకోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



కురబలకోట మండలం తెట్టులో వెలసిన శ్రీ పాలేటమ్మ పగలు జాతర వైభవంగా జరిగింది. ఆలయంలో అమ్మవారిని ప్రత్యేక అలంకరణచేసి కొలువు తీశారు. కురబలకోట, బి.కొత్తకోట, మదనపల్లె, కర్నాటక పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి అమ్మవారికి తెట్టు సర్పంచ్ నులక మనోహర్‌రెడ్డి సారే సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి సుమారు 30గ్రామాలకు చెందిన ప్రజలు చాందిని బండ్లు కట్టి గుడిచుట్టూ ప్రదక్షణలు చేసి మొక్కుబడులను చెల్లించారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ మొక్కులు తీర్చుకొన్నారు. బుధవారం సాయంత్రం కిళ్ళిపాటు నిర్వహించారు.

## జనంలోకి జగనన్నసైన్యం

రామసముద్రం, ఏప్రిల్ 12

ప్రభాతవార్త :



మంత్రి జగనన్న, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచాయితీల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, వాలంటీర్లు, వైసిపి నాయకులు జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం జగన్ అన్న కార్యక్రమానికి మండల వైసిపి నాయకులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో నవ రత్నాలు అందుతున్నాయా లేదా ఏమైనా సమస్యలు ఉన్నా సచివాలయ వాలంటీర్‌చే సచివాలయ కన్వీనర్‌కు తెలపాలని తెలిపారు. డిసిసిహెచ్ రామ చంద్రారెడ్డి, నడింపల్లె గ్రామపంచాయితీలోని జంగాలపల్లె, బొమ్మపల్లె, గుండోరు పల్లె, ఎగువ మొరంపల్లె గ్రామాల్లో గడప దపకు వెళ్లి సిఎం చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించి సిహెచ్ రామచంద్రారెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాచొరవతో మండల అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎంపిపి కుసుమ కుమారి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కేవపరెడ్డి కొండూరు క్రిష్ణారెడ్డి, సిహెచ్‌ప్రకాష్, జీకే చంద్ర కోలాహరినాథ్‌రెడ్డి, ఆదినారాయణ, రాధరెడ్డి, రెడ్డివీరే గౌడ్, సుధాకర్‌రెడ్డి, రామన్న, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మంత్రికి పుష్పగుచ్చం ఇచ్చిన సాయిచరణ్‌రాజు

రామసముద్రం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణం, భూగర్భ గనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో వైఎస్ఆర్ సిపి విద్యార్థివిభాగం వైస్ ప్రెసిడెంట్ సాయి చరణ్‌రాజు (బబ్లు) వైసిపి బుధవారం తిరుపతిలో అన్నమయ్య తిరుపతి, చిత్తూరు జిల్లాల నియోజకవర్గ పరిశీలకులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సాయిచరణ్‌తేజ్ మంత్రికి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. సాయి చరణ్‌ను మంత్రి చూసి ఏం అబ్బాయ్ సాయిచరన్ ఏంటి సంగతలు అంటూ ఆప్యాయంగా పలకరించారు. సమావేశంలో ఈ సందర్భంగా సాయిచరణ్‌రాజు మంత్రికి విద్యార్థుల సమస్యలు, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై వివరిం చారు. దీనికి మంత్రి స్పందించి నవ్వుతూ సమస్యలను విని పరిష్కారంకు సుముఖత తెలిపారు.

## మారెమ్మగుడి హుండిలో చోరీ

రామసముద్రం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



మండలంలోని పెద్దకుపల్లె పంచాయతీలోని తిరుమలరెడ్డిపల్లెలోని ప్రసిద్ధి మారెమ్మగుడి, మట్లావారిపల్లెలోని ఈశ్వరాలయంలో మంగళవారం రాత్రి దుండగులు ఆలయాలు తలుపులు పగలుకొట్టి హుండీలను దోచుకొన్నారు. ఆలయంలోని అమ్మవారి బంగారు తాళిబొట్టు, ముక్కుపుడక, హుండీల్లో డబ్బులు దోచుకెళ్ళారు. ఈ ఆలయం పక్కనే ఉన్న ఓ దుకాణంలో తలుపులు పగలుకొట్టి గుడిలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. గుడిలోని దుంగలను పట్టుకొని అరెస్టు చేయాలన్నారు.

## వైభవంగా గంగజాతర

రామసముద్రం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని గాజులనగరంలో ఉరన్న కనకదుర్గమ్మ బిసి కాలనీలో ఉన్న దుర్గమ్మగుడికి దీపాలు, గెరిగెలు మోసి భక్తాదులు మొక్కులు తీర్చుకొన్నారు. అమ్మవారికి జంతుబలి ఇచ్చి పూజలు చేశారు. జాతరలో భాజా భజంత్రీలు, భళ్ళారి డ్రమ్స్, టపాసాలు పేల్చి ఘనంగా నిర్వహించార ప్రతి ఏటా వర్షాలు బాగా కురిసి పంటలు,పుష్పలంగా పండి రైతులు సుఖ సంతో షాలతో ఉండాలని మొక్కులు తీర్చుకొన్నారు.

**వైభవంగా నల్లాపురమ్మ విగ్రహ ప్రతిష్ఠ :**

మండలంలోని నరసాపురం గ్రామంలో వైభవంగా నల్లపురమ్మ విగ్రహ ప్రతిష్ఠ అర్చకులు అనీల్‌స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నరసా పురం గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు.

## మంత్రిని కలిసిన మల్లెల పవన్

రామసముద్రం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త మల్లెల పవన్ కుమార్‌రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని కలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని వైసిపి కార్యకర్తలు సమాచారాన్ని,ప్రజల సమస్యలపై పవన్ కుమార్‌రెడ్డిని మంత్రి అడిగి తెలుసుకొన్నారు. మంత్రితో కొద్దిసేపు బేటి అయ్యారు. ఈయనతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా పాలనకు చరమగీతం పాడాలి

దువ్వూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



ప్రస్తుత వైకాపా ప్రభుత్వ పాలన అన్ని రంగాలలో విఫలమైందని ఈ పాలనకు చరమగీతం పాడాలని మండల టీడీపీ ఉపాధ్యక్షుడు బోరెడ్డి వెంకట రమణారెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పెద్దజొన్నవరం గ్రామంలో మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని తెదేపా ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి, దౌర్జన్యం, ఇసుక దోపిడీ పెరిగిపోయిందని పేద ప్రజలు జీవించాలంటేనే కష్టంగా మారిందని ఈ పాలన ముగిస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయం సాధిస్తుందని ప్రజలు తెదేపాను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## 18న జోన్-5 కమిటీ సమావేశం

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



ఈనెల 18వ తేదీన కడపలో తెదేపా తలపెట్టిన జోన్-5 కమిటీ సమావేశం ఏర్పాట్లను టెంకాయ కొట్టి బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి మాజీ సీఎం చంద్రబాబునాయుడు హాజరు కానున్నారన్నారు. జోన్-5లోని కడప, నంద్యాల, కర్నూలు, అనంతపురం, హిందూపురం పార్లమెంటులకు చెందిన 35 నియోజకవర్గాల నుంచి పార్టీ ప్రతినిధులు హాజరవుతారన్నారు. భూమి పూజ కార్యక్రమంలో టీడీపీ నేతలు అమీర్, ఖాసీంలు పాల్గొన్నారు.

## 14 నుంచి ఎకోపల్లెలో గంగ జాతర

దువ్వూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎకోపల్లె గ్రామంలో ఈనెల 14 నుంచి పాలేటి గంగ జాతర, ఆవుల పబ్బం కార్యక్రమాలు 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలో వెలసిన గంగాభవానీ, అంకాలమ్మ, చౌడేశ్వరి మాతల జాతర వైభవంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా 14న గ్రామ దేవతలకు పూజలు, పెద్దిరాజు కథ, కలశస్థాపన కార్యక్రమాలుంటాయని, 15న సిద్ధబుద్ధి యాగం, శ్రీ షమీ వృక్షయాగం, రాత్రికి గంగా కాటమరాజు కథ, అలాగే చివరి రోజు 16న పాలేటి యాగం, గ్రామ బోనాలు, మద్దిమాను యాగం, ఆవులపందేరం తదితర కార్యక్రమాలుంటాయన్నారు. 16 మధ్యాహ్నం భక్తులకు అన్నదానం సౌకర్యం ఉంటుందన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## బహుజనులకు రాజ్యాధికారం ఇవ్వాలి

దువ్వూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



రాష్ట్రంలో బహుజనులు వెనకబడి ఉన్నారని వారు అభివృద్ధి చెందాలంటే బహుజనులకు రాజ్యాధి కారం ఇవ్వాలని బహుజన సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు జయరాం అన్నారు. బుధవారం మండలంలోని బీఎస్పీ కార్యాలయంలో మహా త్మా జ్యోతిరావు పూలే, డా.బీఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఇంకా వెనకబడి ఉన్నారని వారు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఉత్తరప్రదేశ్‌లో బహు జన కాంశీరాం పార్టీ స్థాపించారన్నారు. ఆయన అడుగుజాడల్లోనే మాయావతి బహుజనులకు న్యాయం చేశారన్నారు. ఏపీలో కూడా బహుజన్ సమాజ్‌వాదీ పార్టీని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెన్నయ్య పాల్గొన్నారు.

## మూడు నెలల బ్యాక్‌లాగ్ బియ్యాన్ని వెంటనే ఇవ్వాలి

జమ్మలమడుగు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఉచితంగా ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం కింద ఇస్తుంటే జమ్మలమడుగు రేషన్ షాప్ నెంబర్ 12బి లో మాత్రం ఆ రేషన్ బియ్యాన్ని కూడా పంచకుండా అసలు ఆటోల ద్వారా పంపిణీ చేయకుండా పేద ప్రజల ఉసురు పోసుకుంటున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు వాపోయారు. బ్యాక్‌లాగ్ మూడు నెలల బియ్యాన్ని వెంటనే ఇవ్వాలని జమ్మలమడుగు తహసీల్దారు కార్యా లయం ముందు నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దారు మేసా రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ 9వ వార్డు కౌన్సిలర్ బాణా శివ రామ లింగారెడ్డి, బీజేపీ నాయకులు కుందవరం పుష్పరాజు, కారపాకుల రాజ శేఖర్, చెవిటి బాలస్వామి, చెవిటి నాగరాజు, చిన్నబాబు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## కార్మికుల స్థానిక సమస్యల పరిష్కారానికి చర్చించాలి

### ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్, ఏనుగండ్లతో సమావేశం ఏర్పాటు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం మున్సి పల్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ పారిశుద్ధ్యం ఇంజనీరింగ్ శాశ్వత కార్మికుల సమస్యలు పెరుగుతున్నాయి తప్ప ఏ ఒక్కటి పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు ఏడాది గడిచిన కార్మికులకు అందాల్సిన యూనిఫామ్ చెప్పులు సభ్యులు టవలు నూనె అందివ్వడంలో జాప్యం తగదన్నారు ప్రతి సోమవారం కార్మికులకు మాస్టర్ డివిజన్ కార్యాలయం ఎదురుగా వేసి వీధు ల్లోని సమస్యలను పరిష్కరించాలని జీవో నెంబర్ 44 59 ప్రకారం మహిళా కార్మికులకు ఐదు రోజులు స్పెషల్ సెలవు దినాలు మంజూరు చేయాలని ఎస్ఆర్‌లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎండల తీవ్రత అధికం గా ఉన్న నేపథ్యంలో పారిశుధ్య కార్మికులకు ఎండ సుర తగలకుండా మధ్యా హ్నం మూడు నుంచి విధులు మార్చాలని తదితర డిమాండ్లను పరిష్కరిం చాలని లేనిపక్షంలో దీర్ఘకాలిక ఆధ్వర్యంలో చేపడతామని వారు హెచ్చరిం చారు అనంతరం అసిస్టెంట్ కమిషనర్ కు డిమాండ్ల నోటీసు అందజేశారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు రూబెన్ సురేష్ మధు రాజేష్ బొజ్జ ప్రసాద్ నిర్మల ప్రమీల సరోజ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

కమలాపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



మండల వైసీపీ నాయకులు 20వ వార్డు కౌన్సిలర్ గురించి జరుగుతున్న రభసపై సమావేశంలో మాట్లాడుతూ ఒక పార్టీ గుర్తుపై గెలిచి ఇంకోపార్టీలో చేరడమే అసలు అనైతికమని అయితే 20వ వార్డు కౌన్సిలర్ నీలం ప్రమీల రాజీనామా చేయ దంతో తెదేపా నాయకులు జీర్ణించుకోలేక ఆమె సంతకం ఫోర్జరీ అంటూ ఆమె రాజీనామా చేయలేదంటూ నగర పంచాయతీ కార్యాలయంలో వద్ద నానా రభస చేయడం సరైన పద్ధతి కాదన్నారు. వాస్తవాలు తెలుసుకొని నిజాలు మాట్లాడడం తెదేపా నాయకులు నేర్చుకోవాలన్నారు. నగర పంచాయతీ పరిధిలో మొత్తం 20 కౌన్సిలర్లుండగా 15 మంది వైఎస్ఆర్‌సీపీ తరుపున గెలిచిన అభ్యర్థులు ఉండగా నీలం ప్రమీల సంతకం ఫోర్జరీ చేసి రాజీనామా చేసినట్లు చేయటం వలన మాకేమి ప్రయోజనం లేదన్నారు. తెదేపాలో చేరిన నీలం ప్రమీలను మహిళ అని కూడా చూడకుండా ఆమెను తెదేపా నాయకులు బెదిరించి కమలాపురం నగర పంచాయతీ కార్యాలయానికి తీసుకురావడం న్యాయం కాదన్నారు. 40 సంవత్సరాల చరిత్ర కలిగిన తెదేపా 15 సంవత్సరాల సీఎంగా పని చేసిన చంద్రబాబు నాయుడు తెదేపా నాయకులకు కార్యకర్తలకు క్రమశిక్షణ నేర్పించా ల్సింది పోయి అబద్ధాలతో రభస చేసుకుంటూ రాజకీయాలు చేయడం నేర్పించా దని ఇది శోచనీయమని మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, నగర పంచాయతీ వైస్ ఛైర్మన్‌లు మహ్మద్ సాదిక్, మారుజొళ్ల శ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎన్.సి. పుల్లారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు మస్తానయ్య, శివప్రసాద్‌రెడ్డి అన్నారు.

## విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలను తగ్గించాలి

### జనసేన రాజంపేట నియోజకవర్గం నాయకులు అతికారి దినేష్

రాజంపేట ఏప్రిల్ 12, ప్రభాతవార్త



కరెంటు చార్జీలు పెంచుతూ, అసలే వేసవి కాలంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుంది అటువంటి సమయంలో విద్యుత్ చార్జీలను పెంచడం వలన వైసీపీ ప్రభుత్వం ప్రజలపైన మోయలేని పెనుబారం మోపుతున్నారని జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గం నాయకులు అతికారి దినేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ తన పాదయాత్ర సమయంలో కరెంటు చార్జీలు బాదుడే బాదుడు అని నాటకాలు ఆడి తాము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచబోమని ప్రతి ఊరు తిరిగి చెప్పిన జగన్ మాట తప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం ఇప్పుడు 6వసారీ మళ్ళీ విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తున్నామని రూపాయి ప్రజలకు ఇచ్చి పది రూపా యలు ప్రజలపైన పన్నుల భారం వేస్తున్నారని మండిపడ్డారు. జగన్‌తీరు వలన నిత్యవసరలన్నీ పెరిగి పోయాయి సామాన్య ప్రజలు బతుకు భారంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోకపోతే రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్పిపి కనుమరుగ య్యేలా ప్రజలు తీర్పిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



బ్రహ్మకుమారిస్ ఓంశాంతి భవన్ ఆధ్వర్యంలో గాంధీరోడ్డు లో సీఎస్నర్ హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంను బుధవారం ఉదయం బికె శాంత, డాక్టర్ పద్మజ ప్రతాపరెడ్డి, బీసనల్ అధికారులు నాగేంద్ర, నరేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంత మాట్లాడుతూ ఏ కాలంలో అయిన ఆరోగ్యకర జీవనానికి మూలాధారం మంచినీరే అని వేసవికాలంలో వచ్చే వ్యాధుల నుండి రక్షించుకోవడానికి ప్రతి మనిషి విధిగా 4 లేక 5 లీటర్ల నీటిని త్రాగాలని సూచించారు. వేసవి పూర్తి అయ్యే వరకూ చలివేంద్రకు కావలసిన పూర్తి మినరల్ వాటర్‌ను సుబ్బారాయుడు, జయలక్ష్మి దంపతుల జ్ఞాపకారతమ్ పంపిణీ చేయనున్నట్లు బికె శాంత తెలిపారు. ఈ సందర్భంగా దాహార్తులకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

## చాపాడు నూతన ఎస్ఐగా మైనుద్దీన్ బాధ్యతల స్వీకరణ

చాపాడు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



చాపాడు నూతన ఎస్ఐగా మైనుద్దీన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇన్ఛార్జ్ ఎస్ఐగా పనిచేస్తున్న కేసిరాజు కడప స్పెషల్ బ్రాంచ్‌కి బదిలీ కాగా ప్రొద్దుటూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున మైనుద్దీన్ బదిలీపై చాపాడు పోలీస్ స్టేషన్ కు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అసాంఘిక కార్యక్రమాల పై ప్రత్యేక దృష్టి సారీ స్తామన్నారు.

## రమ్యంగా రామలింగేశ్వర స్వామి రథోత్సవం

ప్రొద్దుటూరు అర్బన్ ఏప్రిల్ 12, ప్రభాతవార్త



పట్టణంలోని పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠితమైన రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజు బుధవారం గంగా గౌరీ సమేత రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయంలోని రాజరాజేశ్వరీ దేవి, రామలింగేశ్వర స్వామి, కాలభైరవ స్వామి, గణపతి స్వామి, తదితర స్వాములకు విశేష అలంకరణ, అభిషేకాలు, పూజలు, రామలింగేశ్వర స్వామికి బిల్వార్చన, రాజరాజేశ్వరీ దేవి కి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 9 గంటల నుంచి గంగా గౌరీ సమేత రామలింగేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులతో రథోత్సవాన్ని దేవస్థానం నుండి రామేశ్వరం పురవీధులలో మంగళ వాయిద్యాలు, కేరళ వాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల నడుమ వేడుకగా నిర్వహిం చారు. భక్తులు హరహరమహదేవ పాహిమాం... రక్షమాం... అంటూ పాల్గొని కాయ కర్పూరం సమర్పించారు. కార్యక్రమంలో రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

## మోడంపల్లెలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు మోడం పల్లె లో నిర్వహించిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాకి తిరుపతమ్మ చంద్రశేఖర్ రెడ్డి కసిరెడ్డి ప్రశాంత్ చంద్ర సుబ్రహ్మణ్యం పండు విష్ణు మురళి సుబ్బారెడ్డి ఫక్రుద్దీన్ వి చరణ్ కిషోర్ శేఖర్ వెంకటసుబ్బయ్య మస్తాన్ గోలే సుర సుర శ్రీనివాసులు ఆవుల దస్తగిరి గోపవరం గౌస్ పట్నం మా భాష షాకీర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అనైతిక చర్య

### టిడిపి రాష్ట్ర బిసిసెల్ కార్యదర్శి వేణుగోపాల్

ప్రొద్దుటూరు ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నో ఉద్యమాలు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్నదే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అని దాదాపు 20వేల ఎకరాలలో మూడు లక్షల కోట్ల విలువైన ఆస్తిని కేంద్రం ప్రైవేటు పరం చేస్తామని ప్రయత్నించడం అనైతిక చర్యని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ విమర్శించారు ఏపీ రాష్ట్ర విభజనలో భాగంగా అన్ని రకాలుగా కేంద్రం సహాయ సహకారాలు అందిస్తుందని నాడు బిజెపి జాతీయ అధ్యక్షులు వెంకయ్య నాయుడు ఎన్నికల ప్రచా రంలో నరేంద్ర మోడీ అమిత్ షాలు వాగ్దానాలు చేశారని అధికారంలోకి వచ్చిన అనంతరం జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టు 9 సంవత్సరాలైనా పూర్తి కాలేదని విమర్శిం చారు రైల్వే సంత కు నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ పురం చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు ఏపీ రాజ ధాని నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తి సహాయ సహకారాలు చేస్తామని చెప్పి దాటివేసే ప్రయత్నం సమంజసం కాదన్నారు ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజధానిని గాలికి వదిలేసాడన్నారు నాడు ఎన్నికల ప్రచారంలో వైసీపీకి ఎంపీల పూర్తి మెజారిటీ ఇస్తే కేంద్రం మెడల్ వంచుతామని చెప్పి ఇప్పుడేమో కేంద్ర ప్రభుత్వం చెప్పినదాని కల్లా డుడు బసవన్నలా జగన్ పరిస్థితి మారిందని విమర్శించారు ఇలాంటి చేతగాని సీఎంని చూసి కేంద్రంలో ఉన్న పెద్దలు విశాఖ ఉక్కు ప్రత్యేక నష్టాలు ఊబిలో ఉన్నదని చెప్పి ప్రైవేట్ పురం చేయాలని కంకణం కట్టుకున్నారని విమర్శించారు తొందరలోనే వైసిపి ప్రభు త్వా న్ని బంగాళా ఖాతంలో కలిపే రోజులు దగ్గర పడ్డాయని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో టిడిపి దేవాంగ సాధికారిక రాష్ట్ర కమిటీ కన్వీనర్ అంపావతిన నాగ సుబ్బరాయుడు వాణిజ్య విభాగం ఉపా ధ్యక్షులు గోమేధికం సుదర్శన్ సిజె రమణ పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్థులను ఆదుకుందాం

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



క్షయ వ్యాధిగ్రస్థులను వెలి వేయకుండా ఆదుకోవాలని దేవలంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.రియాజ్‌బేగ్ పేర్కొన్నారు. క్షయ వ్యాధి నిశ్చయ పోషణ ఆహార కార్యక్రమంలో భాగంగా బుధవారం క్షయవ్యాధిగ్రస్థులకు న్యూట్రి షన్ ఫుడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలో అయినా క్షయ వ్యాధిగ్రస్థులు ఉంటే వారికి నెలసరికి సరిపోవు పోషకాహార పదార్థాలను ఉచితంగా మందులను అందజేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిగ్రస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటికే మండలంలో పది మంది క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి వైద్య సిబ్బంది దత్తత తీసుకున్నారని ఎవరైనా ఉంటే ఆసుపత్రిలో సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో డా.రఫీ ఫుల్‌కాల్ ఎంపీహెచ్ఈవో దేవదానం, క్షయవ్యాధి సూపర్‌వైజర్ హరి, కమ్యూనిటీ హెల్త్ అధికారి శివకుమార్, స్టాఫ్ నర్స్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో బుధవారం జమ్మలమడుగు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చదిపి రాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్సీ శివనాథరెడ్డిని 2వ రోజు పాదయాత్రలో భాగంగా జేసీ ప్రభాకర్‌రెడ్డిని కలిశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యపై విచారణ

జమ్మలమడుగు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామంలో గత సంవత్సరం డిసెంబరు 7న గ్రామంలోని రైతు ఖాతా రామిరెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే ఈ మేరకు రైతు కుటుంబ సభ్యులను బుధవారం డివిజన్ స్థాయి కమిటీ సభ్యులు జమ్మలమడుగు ఆర్డీవో జి.శ్రీనివాసులు ఆత్మహత్యకు గల కారణాలను విచారణ చేసినట్లు మండల వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి, తహసీల్దారు జి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులతో చర్చించి పలు విషయాలను తెలుసుకున్నామన్నారు. ఈ సందర్భంగా రైతు భార్య లక్ష్మిసుబ్బమ్మ, కుమారుడు శివమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తమ సొంత పొలంతో పాటి కౌలుకు వ్యవసాయం చేసేవారని పంటలు సరిగా పండక నష్టం వాటిల్లిం దని అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసు కున్నారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాగు చేసిన పంటల వివరాలను ఆర్డీవోకు తెలిపారు. ఆర్డీవో విచారణ నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఐ పి.నరేష్, ఆర్ఐ ఏసోబు, గ్రామ వీఆర్వో లక్ష్మణ్‌కుమార్, గ్రామ ఉద్యాన సహాయ కులు రామసుందర్‌రెడ్డి, గ్రామ నాయకులు విశ్వనాథరెడ్డి, అంకాల్‌రెడ్డి, రైతు సోదరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి విజయవంతం చేయండి

– జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్



రాయచోటి, ఏప్రిల్ 12ప్రభాతవార్త:

ఈనెల 14న భారత రత్న రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జన్మదిన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరిషా పిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 132వ జయంతి వేడుకల సందర్భంగా రాయచోటి పట్టణంలోని మదనపల్లె రోడ్డులో ఉన్న పిసిఆర్ కన్వెన్షన్ హాలు నందు ఉదయం 10 గంటల నుండి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జన మ్మదిన జయంతి వేడుకల కార్యక్రమం నిర్వహించబడునని, కావున అన్నమయ్య జిల్లాలో గల ప్రజా ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంఘ నాయకులు, జిల్లా అధికారులు, అనధికారులు, ప్రజలందరు తప్పక హాజరు

## బండెనుక బండి మూడుబండ్లు

**సమయపాలన పాటించని ఆర్టీసి : తీవ్ర ఇబ్బందులో ప్రయాణీకులు**

అన్నమయ్యజిల్లా మార్చి12, ప్రభాతవార్త



బండెనుకబండి మూడుబండ్లు ఆపై గంటల వ్యవధి ఇదీ రాయచోటి, కదిరి డిపోల మధ్య నెలకొన్న ఆర్టీసి పరిస్థితి. జిల్లా కేంద్రమైన రాయచోటి నుండి కదిరి వైపు అల్ట్రా పల్లెవెలుగు, పల్లె వెలుగు సర్వీసులు నడుస్తున్నాయి. కదిరి డిపోనుండి 2 అల్ట్రా పల్లెవెలుగు, 4పల్లెవెలుగు, రాయచోటి డిపోనుండి 5 అల్ట్రా పల్లెవెలుగు, 7పల్లెవెలుగు సర్వీసులను నడుపుతున్నారు. అయితే ప్రయాణీకులకు మాత్రం ఇబ్బందులు తప్పడంలేదు. ఎందుకంటే సమయపాలన పాటించక పోవడమే ముఖ్యకారణం. అటు కదిరి వైపు వెళ్ళినా, ఇటు రాయచోటికి వెళ్ళినా 15 నిముషాల వ్యవధిలో రెండునుండి మూడు బస్సులు ఒకేసారి వెళ్ళిపోతాయి. ఆతరువాత ప్రయాణీకులు నిరీక్షించాల్సిందే. ఆ మధ్యలో ఎటువంటి ప్రయివేటు వాహణం వచ్చినా సర్దుకు పోతున్నారు. ఆతరువాత వచ్చే మొదటి బస్సు క్రిక్కిరిసి వస్తుంది. వేచి ఉండలేక అలాగే వెళ్ళి ప్రయాణీకులు వెళ్ళిపోతారు. ఆ తరువాత వచ్చే బస్సులు కనీసం సీటు కెపాసిటీ లేకుండా వెళ్తుంటాయి. దీనికి రెండు డిపోలకు చెందిన ఉన్నతాధికారులకు అవగాహన లేకపోవడమేనని పలువురు ప్రయాణీకులు ప్రశ్నిస్తున్నారు.

**డిపోమేనేజర్ వివరణ:**

ఈ విషయంపై రాయచోటి డిపోమేనేజర్‌ను ఫోన్లో వివరణ కోరగా తాను బయట ఉన్నానని తాను వచ్చిన తరువాత దినిపై చర్యలు తీసుకొని ప్రయాణీకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకొంటామని తెలిపారు.

## 14 నుంచి ఎకోపల్లెలో గంగ జాతర

దువ్వూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎకోపల్లె గ్రామంలో ఈనెల 14 నుంచి పాలేటి గంగ జాతర, ఆవుల పబ్బం కార్యక్రమాలు 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలో వెలసిన గంగాభవానీ, అంకాలమ్మ, చౌడేశ్వరి మాతల జాతర వైభవంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా 14న గ్రామ దేవతలకు పూజలు, పెద్దిరాజు కథ, కలశస్థాపన తదితర కార్యక్రమాలుంటాయని, 15న సిద్ధబుద్ధి యాగం, శ్రీ షమీ వృక్ష యాగం, రాత్రికి గంగా కాటమరాజు కథ, అలాగే చివరి రోజు 16న పాలేటి యాగం, గ్రామ బోనాలు, మద్దిమాను యాగం, ఆవులపందేరం తదితర కార్యక్రమాలుంటాయన్నారు. 16 మధ్యాహ్నం భక్తులకు అన్నదానం సౌకర్యం ఉంటుందన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## జగన్ సొంత మీడియాకు ప్రభుత్వ నిధుల మళ్లింపు

వేంపల్లె, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :



సీఎం జగన్‌మోహన్ రెడ్డి సొంత మీడియాకు ప్రభుత్వ నిధులను మళ్లిస్తూ దోపిడీ చేస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బటన్ నొక్కడం ద్వారా జగన్ ప్రజలకు గోరంత ఇస్తూ పన్నుల మోత, ధరల వాత ద్వారా ప్రజల నుండి కొండంత లాగేస్తున్నారని తులసిరెడ్డి మండిపడ్డారు. అమ్మఒడి, ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం, తదితర పథకాల ద్వారా ప్రజలకు వైకాపా ప్రభుత్వం ఇస్తున్నది జానెడంత అని, ఆర్టీసీ, విద్యుత్, మీసేవ ఛార్జిల పెంపు, పెట్రోలు, డీజిల్ ధరలపై వ్యాట్, అదనపు వ్యాట్, ఇతరత్రా వాటి ద్వారా ప్రజల నుండి జగన్ ప్రభుత్వం లాక్కుంటున్నది బారెడు అన్నారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ టి.సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, చెన్నకేశవ, వేంపల్లె మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఉత్తన్న, బద్రి, సత్తార్ పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడుకోండి

కొండాపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :



కొండాపురం మండలంలోని బ్రాహ్మణపల్లెలో బుధవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నూతనంగా నిర్మించిన వాటర్‌ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో సైతం వాటర్‌ప్లాంట్‌లను ఏర్పాటు చేసి శుద్ధినీటి జలాలు అందిస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. గతంలో గ్రామాల్లో శుద్ధినీరు లేక ఫ్లోరైడ్ నీటిని తాగి ప్రజలు అనేక వ్యాధుల భారిన పడేవారన్నారు. ప్రస్తుతం మారుమూల గ్రామాలలో సైతం శుద్ధినీటి జలాలను అందిస్తున్నామని అన్నారు. నీరు చాలా విలువైనదని, నీటిని వృథా చేయకుండా ఉపయోగించుకోవాలని, నీటి నిల్వలు పెంచుకునేందుకు తగు విధంగా అందరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో గజ్జల రామసుబ్బారెడ్డి, చింతా రాజారెడ్డి, పెద్దిరెడ్డి, గజ్జల విష్ణువర్ధన్‌రెడ్డి, సుగుమంచిపల్లె విశ్వనాథరెడ్డి, బాలనాగిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సుగుమంచిపల్లె నాగేశ్వరరెడ్డి, కార్యకర్తలు, వైకాపా అభిమానులు పాల్గొన్నారు.

## వైకాపా పథకాలతోనే పేదల జీవితాల్లో వెలుగులు

పులివెందుల రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :

వైకాపా ప్రవేశపెట్టిన పథకాలతోనే రాష్ట్రంలో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని పులివెందుల పట్టణ వైకాపా కన్వీనరు హాల్ గంగాధర్‌రెడ్డి అన్నారు. బుధవారం పులివెందుల పట్టణంలోని 21వ వార్డు ఎస్‌బీఐ కాలనీ సచివాలయ పరిధిలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహించారు. వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలు సేకరించి గత ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు కోడిరమణ, మస్తాన్, అహమ్మద్, చంద్రమౌళి, బ్యాటరీ ప్రసాద్, కోళ్లభాస్కర్, సంపత్, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడొద్దు

– జేడీ ఉమామహేశ్వరమ్మ

సంబేపల్లె, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



రైతులు తమ పొలంలో విచక్షణారహితంగా ఎరువులు వాడడం వలన నేల భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతాయని భూమి ఆరోగ్య పరిరక్షణ తగ్గుతుందని అన్నమయ్య జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ ఉమామహేశ్వరమ్మ అన్నారు. సంబేపల్లె మండలం రెడ్డివారిపల్లె రైతు భరోసా కేంద్రంలో భూసార పరీక్ష ఆవశ్యకతపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమామహేశ్వరమ్మ హాజరై మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్ష ప్రాముఖ్యత రైతులకు అవగాహన కల్పించి మట్టి నమూనాలను సేకరించి ఫలితాలను రైతులకు అందజేయాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమాలను ఈనెల 16వ తేదీ లోపు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆమె కోరారు. వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలను రైతులు తీసుకొని తమ పంట పొలాలను అధిక దిగుబడులు వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. ఎరువుల దుకాణాలు క్రిమిసంహారక మందులు దుకాణాలపై ఆధారపడకుండా వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తీసుకొని ఎరువులు, మందులు వినియోగించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సోమశేఖర్ భూసార పరీక్షల ప్రాముఖ్యత, మట్టి నమూనాల సేకరణలో జాగ్రత్తలు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామంలోని రైతుల పొలంలో ప్రయోగాత్మకమైన మట్టి నమూనా సేకరణ విధానం చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎ.రామాంజులు, ఆర్.బి.కె.రీసోర్స్ పర్సన్ పాల్గొన్నారు.

## ఎస్.రాజంపేటలో భూ హక్కు భూ రక్ష పథకం అమలు

– మండల తహసీల్దార్ శంకర్‌రావు

సిద్దవటం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎస్.రాజంపేట గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు గ్రామంగా తీసుకొని వైఎస్ఆర్ జగనన్న భూ హక్కు, భూ రక్ష 2020 పథకం కింద రీసర్వే నిర్వహించి భూములకు సంబంధించిన హక్కు పత్రాలైన పాస్ బుక్కులు రైతులకు ఇవ్వడం జరిగిందని తహసీల్దార్ శంకర్‌రావు తెలిపారు. ఎస్.రాజంపేట గ్రామంలో బుధవారం డివిజన్ ఇన్స్పెక్టర్ సర్వే ఆఫ్ రికార్డ్స్ అధికారి ప్రభాకర్, మండల తహసీల్దార్ శంకర్‌రావు ఆధ్వర్యంలో భూములకు సర్వే నెంబరు వారిగా హద్దురాళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఆర్డీవో ఆదేశాల మేరకు ఎస్.రాజంపేట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని రోవర్ టెక్నాలజీ ద్వారా పాయింట్ ఎంచుకొని సర్వే నెంబర్ వారీగా హద్దు రాళ్లను నాటడం జరుగుతుందన్నారు. ఎస్.రాజంపేట గ్రామానికి మొత్తం 582 హద్దు రాళ్లు కావాల్సి ఉండగా 552 రాళ్లను మాత్రమే ప్రస్తుతం సిద్ధంగా ఉంచామని వీటన్నిటినీ సంబంధిత రైతుల పొలాలకు సంబంధించి రీ సర్వే ఆధారంగా 4, 5 రోజుల్లో పూర్తిగా భూములకు కేటాయించిన హద్దులకు సరిహద్దు రాళ్లను భూమిలో నాటడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్వో ధనలక్ష్మి, సర్పంచ్ శాలిని, వైసీపీ నాయకుడు శివారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గాలివీడు, ఏప్రిల్ 12ప్రభాతవార్త:



అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం మండల గృహసారధుల కన్వీనర్ ఎస్. ఖాదర్ మొహియుద్దీన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన మండల పరిధిలోని గాలివీడు సచివాలయం–3 పరిధిలోని నిర్వహించిన్న జగనన్నే మా భవిష్యత్ కర్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సచివాలయ పరిధిలో కొండ్రెడ్డిగారిపల్లి, కాయలపల్లి, దక్షణ గడ్డ హరిజనవాడ పల్లెలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గృహ సారధులు, వాలంటీర్లతో కలసి ప్రతి గడపకు యదుభూషణ్‌రెడ్డి వెళ్లి ప్రజలతో మేమేకమయ్యారు. టిడిపి సర్కార్‌కు, వైఎస్సార్ సిపి ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాలను ఆ కుటుంబ సభ్యులకు వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని చదివి వినిపించి, తద్వారా కరపత్రాన్ని వారికి అందజేశారు. జగనన్నపాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలను కొనసాగించడానికి మీరు జగనన్నపై నమ్మకం ఉంచి మద్దతు ఇస్తారా అని ఇంటింటా ప్రజలను యదుభూషణ్‌రెడ్డి స్వయంగా అడిగి ప్రజల నుంచి వచ్చిన సమాధానాలను నమోదు చేశారు. కార్యక్రమంలో గృహ సారధుల మండల కన్వీనర్ ఖాదర్ మొహియుద్దీన్, వైకాపా నాయకులు వేణుగోపాల్, సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, పరశురామ్, కృష్ణ, సూరి, నాగభూషణ్‌నాయుడు, జగదీశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దామోదర్‌రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి

సంబేపల్లె, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



మండల పరిధిలోని శెట్టిపల్లె పంచాయతీ కస్పాకు చెందిన దామోదర్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి తిరుపతిలో చికిత్స పొంది తన గృహంలో విశ్రాంతి తీసుకుంటుండడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్‌ఛార్జి రమేష్‌రెడ్డి బుధవారం తన స్వగృహానికి వెళ్లి దుగ్గనపల్లి దామోదర్‌రెడ్డిని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో పూర్తి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రారెడ్డి, శివారెడ్డి, వల్లీబాషా, ఖాదర్‌ఖాన్ పాల్గొన్నారు.

## ఘనంగా హరిజన్ స్కూల్ డే

సుండుపల్లి, ఏప్రిల్ 12ప్రభాతవార్త:




చిన్నతనం నుండి విద్యపై విద్యార్థిని విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని మాజీ జడ్పీటిసి జయమ్మ, ఎంపిపి అజం తమ్ములు పేర్కొన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని ది హరిజన్ స్కూల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటపాటలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. విద్యావంతులైన ఉపాధ్యాయులను ఎంపిక చేయడంతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆది సింగిల్ విండో ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి, వి శ్రాంత అధ్యాపకుడు, ప్రిన్సిపాల్ సుబ్బరాజు, ఉపాధ్యాయులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వ్యాయామ అధ్యాపకుడు నాగార్జున, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– ఏడిఏ నాగరాజ

బద్వేలు రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



కిసాన్ డ్రోన్ సిహెచ్‌సిలకు డ్రోన్ పైలెట్లుగా నియామకానికి గ్రామీణ యువకులు ఈ నెల 15వ తేదీ నాటికి కిసాన్ డ్రోన్ సిహెచ్‌సిలకు డ్రోన్ పైలెట్‌గా నియామకానికి అర్హులైన గ్రామీణ ప్రాంత యువకులను గుర్తించడానికి ఎంఏఓలు, గ్రామీణ యువత ఎంపిక ప్రామాణికాలు ఏర్పాటు చేయడం జరిగిందని నిరుద్యోగ గ్రామీణ యువత కిసాన్ డ్రోన్ సిహెచ్‌సికి ఎంపిక చేయబడిన ఆర్‌బికె గ్రామంలో నివసించి ఉండాలని కిసాన్ డ్రోన్ సిహెచ్‌సికి ట్యాగ్ చేయబడిన 10 కిలోమీటర్ల వ్యాసార్థంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారై ఉండాలని ఏడిఏ నాగరాజ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్హతలు డ్రోన్ పైలెట్‌గా ఎంపిక చేసుకోవడానికి క్రింద తెలుపబడిన అర్హతలు కలిగిన నిరుద్యోగ గ్రామీణ యువత ప్రాధాన్యత క్రమంలో అర్హులని తెలిపారు. అగ్రికల్చర్ లేదా అగ్రికల్చర్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్, డిప్లొమా ఇన్ అగ్రికల్చర్, అగ్రికల్చర్ ఇంజనీరింగ్, ఏదైనా ఇతర ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్, ఇతర ఇంజనీరింగ్‌లో డిప్లొమా, సాంకేతిక సిబ్బందిని గుర్తించేటపుడు ఎస్సీ, ఎస్టీ యువకులు (జిల్లా ఒక యూనిట్‌గా) తగిన ప్రాతినిథ్యం ఇవ్వడం జరుగుతుందని, గుర్తించబడిన వ్యక్తి వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తి అయి ఉండాలని తెలియజేశారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

– గ్రామ వార్డు సచివాలయ జిల్లా అధికారి మనోహర్‌రాజు

రామాపురం, ఏప్రిల్ 12ప్రభాతవార్త:



సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగులకు గ్రామవార్డు సచివాలయ జిల్లా అధికారి మనోహర్‌రాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్‌వేసి ఉండాలన్నారు. సెలవుపై వెళ్లేటప్పుడు ఖచ్చితంగా పంచాయతీ సెక్రటరీకి తెలియజేయాలన్నారు. పంచాయతీ సెక్రటరీ సెలవుపై వెళ్లాలంటే డిజి టల్ అసిస్టెంట్‌కు తెలియజేయాలన్నారు. ఏ ఒక్కరు క్రమం తప్పితే వారిపై చర్య తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో హైదర్‌వల్లి, ఈవోపిఆర్డీ ఉషారాణి, ఏవో శివశంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొర్రపాడు పశువైద్యశాలలో లేగదూడల ప్రదర్శన

రాజుపాళెం, ఏప్రిల్12, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలోని పశువైద్యశాలలో బుదవారం డాక్టరులక్ష్మీదేవి అధ్యక్షతన లేగదూడల ప్రదర్శన నిర్వహించి ఆరోగ్యవంతంగా ఉన్న దూడలకు జిల్లా మండల పశువైద్యాధికారులు డాక్టరు రమేష్,వెంకటేశ్వర్లు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిధిగా హాజరైన డియల్‌టిఏ ఎక్జూకూటివ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్,రాజుపాళెం అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు లేగదూడల ప్రదర్శనను పరిశీలించి ఆరోగ్యవంతంగా ఉన్న దూడలను గుర్తించి యజమాని రైతులకు బహుమతులు అందించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దూడల సంరక్షణ, వ్యాధినిరోధక టీకాల నిర్వహణ,పాలు త్రాపించటం వంటి అంశాలను రైతులకు వివరించారు.పాడి రైతులకు పశుపోషణ గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు లక్ష్మీదేవి, శివరామిరెడ్డి, చిరంజీవి, రెహానాబేగం, జాషువాపాల్‌రాజ్, హాజీపీరా తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనకు జనం బ్రహ్మరథం

అంబరాన్నంటిన జగనన్నే మా భవిష్యత్తు

– ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ సుందరరామి రెడ్డి

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం బద్వేలు పట్టణంలో జగనన్న పాలనకు జనాలు వార్డులలో బ్రహ్మరథం పడుతున్నారని ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ సుందరరామి రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 16వ వార్డులో మా నమ్మకం నీవే జగనన్న అనే కార్యక్రమం నిర్వహించారు. అడుగడుగునా జగనన్న పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ కన్వీనర్ నిమ్మకాయల సావిత్రి, ఇన్‌ఛార్జ్ నిమ్మకాయల గురివిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ సుందరరామి రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, వార్డు ఇన్‌ఛార్జ్ నిమ్మకాయల గురివిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నారని, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు.అనంతరం ప్రస్తుత ప్రభుత్వంలో వచ్చిన సంక్షేమ పథకాలు, గతంలో వచ్చిన సంక్షేమ పథకాల తేడాను ప్రజలకు వివరించారు. అనంతరం ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ, నిమ్మకాయల శివానంద రెడ్డి, పీరయ్య, చంద్ర, వాలంటీరు చంద్ర, చెన్నయ్యతో పాటు వార్డులోని పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## పుల్లంపేటలో జగనన్నే మా భవిష్యత్తు

పుల్లంపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



పుల్లంపేట మండల కేంద్రంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పుల్లంపేట గ్రామ పంచాయతి సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్ఠాత్మకంగా, రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని పుల్లంపేటలో సర్పంచ్ తన అనుచరులతో ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలుసుకుంటూ కార్యక్రమ వివరాలను వివరిస్తూ స్టిక్కర్లను అతికించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ బోగా పార్థసారధి, బికె మణి, మడగలం శ్రీను, వైఎస్ఆర్‌సిపి నాయకులు, గృహ సారథులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు చీరలు పంపిణీ

నందలూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

పవిత్ర రంజాన్‌మాసం పురస్కరించుకొని పేద మహిళలకు విశ్రాంత రేడియోగ్రాఫర్ షేక్ ఖాదర్‌వలి, షేక్ మల్లిక దంపతులు బుధవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ ఖాదర్‌వలి మాట్లాడుతూ ప్రతియేటా రంజాన్ మాసంలో తనకున్నదాంట్లో ఇతరులకు సాయం చేయాలని సదుద్దేశ్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు వందమందికి పైగా మహిళలకు చీరలతో పాటు ఆర్థికసాయాన్ని అందజేస్తున్నామన్నారు. ఈనెల 8న ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్‌విందును కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రంజాన్ పండుగ రోజున అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఉడతాభక్తిగా తనవంతు తానుగా పేదలకు సహాయాన్ని అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మహ్మద్ హనీఫ్ పాల్గొన్నారు.

## మైదుకూరు పిహెచ్‌సి కేంద్రం నందు అన్న ప్రసాద వితరణ



మైదుకూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

సామాజిక న్యాయ వారోత్సవాలల్లో భాగంగా బుధవారం భారతీయ జనతా పార్టీ మైదుకూరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మాచునూరు సుబ్బరాయుడు ఆర్థిక సహాయంతో అన్నధాన కార్యక్రమం జరిగింది. మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంనకు ఆరోగ్య పరీక్షల నిమిత్తం వచ్చు గర్భిణీ మహిళలకు, రోగులకు "మాత అన్న ప్రసాద వితరణ" కార్యక్రమంలో భాగంగా 200 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి, వాగ్దాడం శివ శంకర్, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, పోలిశెట్టి శివ, బొజ్జ కృష్ణారెడ్డి లు పాల్గొన్నారు.



పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నేడు ప్రమాణ స్వీకారం చేయబోతున్న శ్రీ ఎం.వి రామచంద్రారెడ్డి గారిని గుంటూరు నందు కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉపాధ్యాయ బృందం.

## వైకాపా పాలనకు చరమగీతం పాడాలి

దువ్వూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



ప్రస్తుత వైకాపా ప్రభుత్వ పాలన అన్ని రంగాలలో విఫలమైందని ఈ పాలనకు చరమగీతం పాడాలని మండల టీడీపీ ఉపాధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పెద్దజొన్నవరం గ్రామంలో మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని తెదేపా ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి, దౌర్జన్యం, ఇసుక దోపిడీ పెరిగిపోయిందని పేద ప్రజలు జీవించాలంటేనే కష్టంగా మారిందని ఈ పాలన ముగిస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయం సాధిస్తుందని ప్రజలు తెదేపాను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

వేంపల్లె, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :



ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన అందిస్తున్న ఘనత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లె పంచాయతీ పరిధిలోని పక్కీరుపల్లెలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు పాల్గొన్నారు. అక్కడ ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్ఆర్‌సీపీ పాలన ఎలా ఉందో ప్రజలకు అడిగి తెలుసుకున్నారు.

## ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రారంభోత్సవం చేసిన జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలో ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చుటకు ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్షులు లాయం యోగయ్య, ప్రధాన కార్యదర్శి గంగసాని సాంబశివారెడ్డితో పాటు 1983–84 బ్యాచ్‌కు చెందిన పలువురి సహకారంతో మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటుచేసి ప్రజల దాహార్తిని తీర్చడం జరుగుతుంది. బుధవారం ఉదయం ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డా॥ అంబవరం ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సుమారు 500 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని, ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఫ్రెండ్స్ సేవా సంఘం సభ్యులు ప్రతి సంవత్సరం చలివేంద్రాలను ఏర్పాటుచేసి ప్రజల దాహార్తిని తీర్చుటకు కృషి చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. చలివేంద్రాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. అనంతరం ఫ్రెండ్స్ సేవా సంఘం సభ్యులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, ఫ్రెండ్స్ సేవా సంఘం సభ్యులు సముద్రాల శ్రీనివాసులు, పఠాన్, ఆయూబ్ ఖాన్, గంటా రాజశేఖర్, నీక్సన్, ప్రభు కుమార్, లాయర్ బ్రహ్మారెడ్డి, చంద్రశేఖర్, సుబ్బారావు, బాలయ్య, ఎ.సి.సుబ్బారెడ్డి, పిల్లి భాస్కర్, మునీంద్ర, గూడెం జయరామిరెడ్డి, గోపాల్, అబ్దుల్ సత్తార్, చింతం నాగేంద్ర, గౌస్, శంకరయ్య, అంబవరం జయరామిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులను అలరించిన జబర్దస్తీ టీం




పీలేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

బుధవారం స్థానిక ఎంజేఆర్ ఇంజినీ రింగ్ కళాశాలలో బుల్లితెర జబర్దస్తీ టీం సందడి చేసింది. బుధవారం కళాశాలలో జరిగిన జనిత్–2,కే, 24, జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం ఈవెంట్లో భాగంగా జబర్దస్తీ టీం పాల్గొని విద్యార్థులు నవ్వుల్లో ముంచెత్తింది. జబర్దస్తీ టీం ఆటో రాంప్రసాద్, ఇమ్మానుయేల్, లేడీ గెటప్ తన్మయి, బాబు పాల్గొని విద్యార్తులు తమ మాటల గారిడితో ఉత్సాహ పరిచారు. కొన్ని స్క్రిప్టులు ప్రదర్శించి అందరినీ అలరించారు. ఆటో రాంప్రసాద్, ఇమ్మానుయేల్ పంచులకు విద్యార్థులు పగలబడినవ్వారు. ఎంజేఆర్ కళాశాల ప్రాంగణం విద్యార్థుల కేరింతలతో దద్దరిల్లింది. కార్య క్రమం కళాశాల సహకా రంతో తిరుపతి కొర్లకుంటకు చెందిన కళ్యాణ్ డైరెక్షన్‌లో తీసిన ఇండిపెండెంట్ షార్టు ఫిల్మ్ నీతో నాపరిచయం పోస్టర్‌ను జబర్దస్తీ టీం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంజేఆర్ కళాశాల ఛైర్మన్ అవినాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.